సాక్షి 24|7

ప్రకాశం

శనివారం 19-8-2017



వర్తమానాన్ని బంధించి భవిష్యత్తుకు అందించేది..
గతానికి ప్రాణం పోసి.. జ్ఞాపకాలను సజీవం చేసేది..
వేయి పదాల్లో చెప్పలేని భావాన్ని అలవోకగా చెప్పగలిగేది..
రూపానికి ప్రతిరూపంగా నిలిచేది.. ఛాయాచిత్రం.
నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా
ప్రత్యేక కథనం

8,9 లో



చుక్కలు దిగి వచ్చె

- చుక్కల భూములపై వీడిన చిక్కుముడి
- ఇప్పటివరకు సాగులో ఉంటే రైతు ఖాతాలోకే..
- ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేస్తే ఆరు నెలల్లో హక్కు
- ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం

వివాదాలకు కేంద్ర బిందువుగా మారి.. ఇటు రైతులకు.. అటు రెవెన్యూ యంత్రాంగానికి చుక్కలు చూపిస్తూ వచ్చిన చుక్కల భూములపై చిక్కుముడి ఎట్టకేలకు వీడింది. ఎప్పుడో బ్రిటిష్ జరిగిన పొరపాటుకు సామాన్య ప్రజలు దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలు చూపుతూ దరఖాస్తు చేసుకుంటే సమగ్ర విచారణ అనంతరం ఆరు నెలల వ్యవధిలో చుక్కల భూమి సంబంధిత రైతు ఖాతాలోకి వెళ్లేలా సర్కారు చర్యలు చేపట్టింది.

- 2లో ▶

గుండ్లకమ్మ సుందరీకరణ



గుండ్లకమ్మ రిజర్వాయర్ వద్ద కలెక్టర్ వినయ్‌చంద్, జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఇతర అధికారులు

- గుండ్లకమ్మ జలాశయాన్ని పరిశీలించిన కలెక్టర్
- పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశం
- సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు

మద్దిపాడు:

జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ శుక్రవారం గుండ్లకమ్మ జలాశయాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, వివిధ శాఖల అధికారులతో కలిసి వెళ్లిన ఆయన రిజర్వాయర్ కుడికాల్వ వరకూ ఉన్న బండ్‌ను, అదేవిధంగా అన్నంగి గ్రామం వైపు నిర్మించిన బండ్‌ను పూర్తిగా పరిశీలించారు. అనంతరం

- మిగతా 2లో ▶

మంచం పట్టిన దేవరపాలెం

జ్వరాలతో విలవిల్లాడుతున్న గ్రామస్తులు

3లో

నోటు కొట్టు.. ప్రమోషన్ పట్టు

ఎయిడెడ్ స్కూల్ టీచర్ల బదిలీల్లో వసూళ్ల పర్వం

6లో

'రాళ్లపాడు' నీరు తరలిస్తే ఊరుకోం

ప్రాజెక్టు ఆయకట్టు రైతుల హెచ్చరిక

కందుకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద రిలే దీక్షలు ప్రారంభం

16లో

నిర్మాణాలను వేగవంతం చేయాలి

– జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

ఒంగోలు : జిల్లా పరిషత్ నిధులతో చేపట్టే నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.8కోట్లతో మంజూరు చేసిన ప్రహరీల నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయంటూ ప్రశ్నించారు. వాటి నిర్మాణాలను అక్టోబరు 2వ తేదీ నాటికి వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ మోడల్ అంగన్‌వాడీ భవనాలకు మంజూరు చేసిన 61 పనులపై కూడా సమీక్షించారు. రూ.1.86 కోట్లతో నిర్మించే ఈ భవనాలు సెప్టెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 10 మండలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాల విషయంలో సమస్యలున్నట్టు పలువురు ఎంపీడీవోలు జడ్పీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఇకపై పంచాయతీరాజ్ అతిథిగృహాలు ఏ మండలానికి సంబంధించినవి ఆ మండల ప్రజాపరిషత్ అధికారి ఆధ్వర్యంలోనే ఉంటాయన్నారు. అతిథిగృహాలలో కనీస సౌకర్యాల కల్పన, తక్షణ రిపేర్లకు అంచనాలు పదిరోజుల్లో పంపాలని డీఈవో ఆదేశించారు. ఇక ఒంగోలులో ప్రస్తుతం నిర్వహిస్తున్న జడ్పీ భవనాన్ని కూల్చి నూతన భవనం నిర్మించాలంటే అందుకు మరో భవనం అవసరం అవుతుందని, అందుకుగాను పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ పై భాగంలో ఒక హాలును నూతనంగా నిర్మించేందుకు అంచనాలు తయారు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను చైర్మన్ ఆదేశించారు. పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌ను జడ్పీ కార్యాలయంగా మార్చుకోవడం ద్వారా చేసే వ్యయం మొత్తం జడ్పీకే మిగులుగా ఉంటుందని ఆలోచిస్తున్నట్లు ఈదర హరిబాబు పేర్కొన్నారు. జడ్పీ సీఈవో బీవీ సాయికుమారి మాట్లాడుతూ ఇక నుంచి ఫైళ్లన్నీ ఈ ఫైలింగ్‌ద్వారా మాత్రమే జరగాలన్నారు. వందశాతం బయోమెట్రిక్ తప్పనిసరి అని పేర్కొంటూ దాని ప్రకారమే సిబ్బందికి జీతాలు విడుదలచేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఇక మీకోసం అర్జీలు కూడా వందశాతం క్లియర్ చేయాలని ఆదేశించారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి


మాట్లాడుతున్న ఈదర హరిబాబు

జిల్లాలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ యర్రగొండపాలెంలోని సీపీడబ్ల్యూఎస్ స్కీము ద్వారా తాగునీటిని అందించాలన్నారు. అవసరమైతే అక్కడ పదిబోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంక్ నింపాలని సూచించారు. అంతేకాని ట్యాంకర్ల ద్వారా నేరుగా సరఫరా చేయాలనే ఆలోచన వద్దని సూచించారు. మరమ్మతులకు గురైన బోర్లను వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయ మరమ్మతుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శానిటరీ కాంప్లెక్స్‌లకు సంస్థాగత టాయిలెట్లు పెద్ద ఎత్తున జిల్లాలో అవసరం ఉందన్నారు. జిల్లా పరిషత్ యాజమాన్య పరిధిలోని అనేక పాఠశాలల్లో మరుగుదొడ్ల అవసరం ఉందని, పదిశాతం నిధులను జిల్లాపరిషత్ నుంచి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పొదిలి జెడ్పీటీసీ సాయి రాజేశ్వరరావు, అధికారులు మహేష్,ఈఈలు, జెడ్పీ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ వింగ్ సూపరింటెండెంట్ నరేంద్రదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ సుందరీకరణ

▶ మొదటి పేజీ తరువాయి

అధికారులతో సమావేశమయ్యారు. రిజర్వాయర్ బండ్స్ వద్ద పిచ్చి మొక్కలను పీకి వేయించి రంగులు వేయించాలని, మోడల్ హౌస్ వద్ద ఉన్న పార్కులను కూడా సుందరంగా తీర్చిదిద్దాలని ఎస్‌ఈ రెడ్డెప్పను ఆదేశించారు. ఆ తర్వాత మల్లవరం వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎదురేగి కలెక్టర్‌కు స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాలను కలెక్టర్, జేసీలకు బహూకరించారు. తీర్థ ప్రసాదాలను వారికి అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి, ఇరిగేషన్ ఎస్‌ఈ రమణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉదయ భాస్కర్, ఆర్‌డీఓ కమ్మ శ్రీనివాసరావు, తహశీల్దార్ కెయల్ నరసింహారావు, గ్రామ సర్పంచ్ రాయపాటి వేణు ఇతర నాయకులు ఉన్నారు.

సీఎం పర్యటన నేపథ్యంలోనే..

సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను సందర్శిస్తారన్న సమాచారంతోనే కలెక్టర్ ముందుగా పరిశీలించినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. గుండ్లకమ్మ నదిపై కొత్తగా ఏర్పాటు చేస్తున్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రారంభించటానికి సీఎం రానున్నట్లు ఈ నేపథ్యంలో రిజర్వాయర్ వద్దకు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, అందువల్లే కలెక్టర్ ఈ పర్యటన చేసినట్లు అధికారులు తెలిపారు.

అధికారులకు ర్యాంకింగ్

ఒంగోలు:

అధికారులు బాధ్యతాయుతంగా, వేగవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ స్పష్టం చేశారు. దీని ఆధారంగా ఎంపీడీవోలు, ఇతర మండల స్థాయి అధికారులకు, నియోజకవర్గాల స్థాయి ప్రత్యేక అధికారులకు త్వరలోనే ర్యాంక్‌లు ప్రకటిస్తామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, పలు విభాగాల జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణాలన్నీ వారం రోజుల్లో గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు దృష్టి సారించాలని ఆదేశించారు. కమాండ్ ఏరియాలో బోర్లు వేయడం ద్వారా సాగునీరు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్‌టీఆర్ జలసిరి పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీనికింద జిల్లాలో 10,880 బోర్లు వేయించాల్సి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల వాటా రూ.6 వేలు, ఇతర లబ్ధిదారుల వాటా రూ.25 వేలుగా నిర్ణయించామన్నారు. అయితే ఈ బోర్లన్నీ 200 అడుగుల లోపులో నీరు పడే ప్రాంతాలలోనే వేయాల్సి ఉంటుందన్నారు. రైతులు రూ.25వేలు చెల్లించేందుకు ఆసక్తి చూపనందున వారికి మధ్య తరహా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. బోర్‌వెల్ నిర్మాణం పూర్తికాగానే ఏపీఎంఐపీ ద్వారా బిందు, స్ప్రింక్లర్ల పరికరాలు మంజూరు చేస్తామన్నారు. బ్యాంకర్లు రైతులకు ఇచ్చే రుణాలపై పూర్తి భరోసా ఉంటుందని, బ్యాంకర్లు రైతులకు సహకరించాలని సూచించారు.


సమీక్ష సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్, పక్కన జేసీ నాగలక్ష్మి

- వేగవంతమైన పనితీరే ప్రాతిపదిక
- త్వరలోనే నియోజకవర్గ, మండల స్థాయిల్లో ర్యాంకుల ప్రకటన
- జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష
- సెప్టెంబర్ కల్లా రాయితీ రుణాల గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశం

ఆట స్థలాల విషయంలో వెనుకబాటు..

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి మండలంలో నెలకు 3 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లను నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు.

నెలకు వంద చొప్పున 600 అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, ప్రతి నియోజకవర్గంలోను నెలకు ఒక పంచాయతీ భవనం నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించుకునేలా ఇంజినీరింగ్ అధికారులు దృష్టిసారించాలన్నారు. పాఠశాల ఆటస్థలాల విషయంలో బాగా వెనుకబడి ఉన్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో 250 పనులు మంజూరు చేస్తే అందులో 80 పనులు మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని, తక్షణమే మిగిలినవి కూడా గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాలోని 161 పంచాయతీలకు చెత్త తరలింపుకు తోపుడు బండ్లను మంజూరు చేశామని, కొన్నిచోట్ల పశువుల హాస్టల్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటట్ ప్రాసెసింగ్ సెంటర్స్ కూడా మంజూరు చేసినందున తక్షణమే వాటిని ప్రారంభించుకోవాలని సూచించారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణపథకం కింద జిల్లాకు కేటాయించిన వాటిని ఈనెలాఖరు నాటికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. 2017–18 సంవత్సరానికి మంజూరైన ఎన్‌టీఆర్ రూరల్, ఎన్‌టిఆర్ గ్రామీణ్ గృహాలను సెప్టెంబర్ 15వ తేదీలోగా, 2018–19 కు మంజరైన గృహాలను సెప్టెంబర్ 30వ తేదీలోగా గ్రౌండింగ్ చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. 2013–14–లో 73 గృహాలు, 2014–15–లో 664 గృహాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి పనులపై నిర్లక్ష్యం తగదు..

ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో రూ.1.50 లక్షల మంది కూలీలకు పనులు చూపించాలని లక్ష్యంగా పెట్టుకుంటే 40వేల మంది మాత్రమే హాజరవుతున్నారని, ఇది పూర్తిగా అధికారుల ఉదాసీనంగా భావించాల్సి వస్తుందన్నారు.

ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన బిల్లుల విషయంలో కూడా ఆధార్ అనుసంధానం సమస్యల కారణంగా రూ.5కోట్లు, ఎంపీసీఏ రిజిస్ట్రేషన్ కారణంగా రూ.9కోట్లు నిలిచిపోవడం సరికాదని తక్షణమే వాటిని పూర్తిచేయాలన్నారు. తక్షణమే వందశాతం ఓడీఎఫ్‌గా తమ మండలాలను తక్షణమే వందశాతం ఓడీఎఫ్‌గా ప్రకటించకపోతే ఎంపీడీవోలపై చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో జేసీ నాగలక్ష్మి, ఎల్‌డీఎం వెంకటేశ్వర్లు, సీపీఓ వెంకయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జయరాం, స్టెప్ సీఈవో రవి, డీఆర్‌డీఏ, డ్వామా , గృహనిర్మాణశాఖ, మెప్మా పీడీలు మురళి, పోలప్ప, శ్రీనివాసరావు, అన్నపూర్ణ, ఆర్‌డీవోలు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు హాజరయ్యారు.

చుక్కలు దిగి వచ్చె

ఒంగోలు టౌన్:

రైతు ఇలాఖాలోకి చుక్కల భూమి (డాటెడ్ ల్యాండ్) అధికారికంగా వచ్చి చేరనుంది. ఇప్పటివరకు తన భూమికి ఆనుకొని ఉండే చుక్కల భూమిని అనధికారికంగా తన ఆధీనంలో ఉంచుకొని రైతులు పంటలు పండిస్తూ వచ్చారు. స్పష్టమైన నిబంధనలు లేకపోవడంతో అనేక ప్రాంతాల్లో ఆ భూములు వివాదాల్లో చిక్కుకుంటున్నాయి. చివరకు కోర్టు కేసుల వరకు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసింది. చుక్కల భూమిని సంబంధిత రైతు ఖాతాలోకి వెళ్లేందుకు చర్యలు చేపట్టింది.

సరైన ధ్రువీకరణ పత్రాలు ఉంటే వెంటనే తహసీల్దార్ వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఆయన సమగ్రంగా విచారించి జిల్లా స్థాయి కమిటీకి నివేదిక అందిస్తారు. ఆ నివేదిక ఆధారంగా జిల్లా స్థాయి కమిటీ విచారించి సంబంధిత రైతులు అర్హులని తేల్చి అప్పగించనుంది. ఈ ప్రక్రియ ఆరు నెలల్లోపు పూర్తి చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జీఓ నెం 210 విడుదల చేసింది.

'చుక్కలు' చూపించేవి..

చుక్కల భూములకు రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడం పెద్ద సమస్యయ్యేది. కొంతమంది రైతులు రెవెన్యూ అధికారులను ప్రలోభాలకు గురిచేసి చుక్కల భూములు ఉన్న ప్రాంతాలను ముందుగానే తెలుసుకొని దానికి ఆనుకొని భూములను కొనుగోలు చేసేవారు. ఆ భూములకు కూడా రికార్డులు పుట్టించేసుకున్నారు. చుక్కల భూమిని ఆనుకొని ఉన్న రైతుల కళ్లు కూడా చుక్కలపై పడటంతో వారు కూడా రెవెన్యూ అధికారులను ప్రలోభాలకు గురిచేసి ఆ భూమికి పట్టాలు పుట్టించుకున్న సంఘటనలు జిల్లాలో అనేకచోట్ల చోటు చేసుకున్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే మీకోసం కార్యక్రమంలో కూడా చుక్కల భూములకు సంబంధించిన వివాదాలు కూడా ఉంటుండటం పరిస్థితికి అద్దం పడుతోంది.

చుక్కల భూమిపై హక్కు వస్తే..

రైతులకు చుక్కల భూమిపై హక్కు అధికారికంగా కలిగితే అనేక ప్రయోజనాలు ఉంటాయి. ఆ భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలతోపాటు టైటిల్ డీడ్ కూడా పొందే వెసులుబాటు కలుగుతోంది. అధికారికంగా విక్రయించుకునే అవకాశం కూడా కలగనుంది. భూసేకరణ జరిగే సమయాల్లో చుక్కల భూములను ప్రభుత్వం సేకరించిన పక్షంలో అప్పటికే ఆ రైతు పేరున అధికారికంగా బదలాయింపు జరిగినందున నష్ట పరిహారం కూడా పొందేవీలుంది.

భూమిని ఎలా కేటాయిస్తారంటే..

- రైతు తాను సాగు చేసుకుంటున్న భూమికి ఆనుకొని చుక్కల భూమి ఉంటే దానిపై హక్కు పొందేందుకు మండల స్థాయి కన్వీనర్‌గా వ్యవహరించనున్న సంబంధిత తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలి.
- ఆ భూములను విచారించిన అనంతరం ఆ తహసీల్దార్‌కు ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత రైతుకు నోటీసు జారీ చేస్తారు.
- నోటీసు జారీ చేసిన వారంరోజుల్లోపు రైతు తన వద్ద ఉన్న రికార్డులన్నింటినీ తహసీల్దార్ వద్దకు తీసుకువచ్చి ధ్రువీకరించుకోవాలి.
- అనంతరం తహసీల్దార్ గ్రామంలో దండోరా వేయించి గ్రామస్తుల సమక్షంలో మిగిలిన రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తారు.
- దరఖాస్తు చేసుకున్న రైతుకు భూమి ఇచ్చేందుకు గ్రామస్తుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే మండల స్థాయి కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరించే తహసీల్దార్ జిల్లా స్థాయి కమిటీకి నివేదిస్తారు.
- జిల్లా స్థాయి కమిటీ దానిని సమగ్రంగా విచారించి ఆరు నెలల్లోపు అందించనున్నారు. ఒక వేళ ఆ రైతుకు అన్యాయం జరిగితే కోర్టును ఆశ్రయించేందుకు కూడా అనుమతి కల్పించింది.
- చుక్కల భూములకు రాష్ట్ర స్థాయిలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్ఏ) అప్పిలేట్ అథారిటీగా వ్యవహరించనున్నారు.

మంచంపట్టిన దేవరపాలెం


జ్వరంతో బాధపడుతున్న వెంకటేశ్వర్లు, ఆయన తల్లి లక్ష్మమ్మ


మంచంలో శింగరాజు ధనమ్మ

- జ్వరాల ధాటికి విలవిల్లాడుతున్న ప్రజలు
- ఇంటికి ఇద్దరు ముగ్గురు జ్వరపీడితులు
- గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరం

చీమకుర్తి రూరల్ : మండలంలోని దేవరపాలెం మంచంపట్టింది. ఇంటికి ఇద్దరు ముగ్గురు..కొన్ని ఇళ్లల్లో ఇంటిల్లపాదీ జ్వరాలతో బాధపడుతున్నారు. మండల కేంద్రం చీమకుర్తి 18 కిలోమీటర్ల దూరంలో దేవరపాలెం ఉంది. స్థానికులు రెండు మూడు వారాల నుంచి విషజ్వరాలతో విలవిల్లాడుతున్నారు. గ్రామానికి చెందిన శింగరాజుపల్లి లక్ష్మి 20 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోంది. కాళ్లు, ముఖం వాపు వచ్చాయి. కీళ్లు పట్టుకుపోయాయని లక్ష్మి ఆవేదన వ్యక్తం చేస్తోంది. అదే ఇంట్లో లక్ష్మి మామ వెంకటేశ్వర్లు, కుమార్తె దుర్గాభవానీ, అత్త వెంకాయమ్మలు కూడా జ్వరాలతో బాధపడుతున్నారు. వారిలో కుమార్తెకు కాస్త నయం కాగానే అత్త వెంకాయమ్మ పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ఒంగోలు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పక్కనే మరో ఇంటికి చెందిన చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లు రెండు రోజుల నుంచి ముఖం వాచి నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. శింగరాజు మోహన్‌రావు అనే వ్యక్తికి మణికట్టు, మోచేతులు పట్టుకుపోయి కదల్లేని స్థితిలో ఉన్నాడు. ఆయన భార్య ఈశ్వరమ్మ, కుమార్తె అరుణ 5 రోజుల నుంచి విషజ్వరాలతో బాధపడుతున్నారు. శింగరాజు రమణమ్మకు 20 రోజుల క్రితం జ్వరం వచ్చింది. మళ్లీ ఇప్పుడు తిరగబెట్టింది. ఇలా దేవరపాలెంలో రెండు వారాలకు పైగా స్థానికులు విషజ్వరాలతో బాధపడుతున్నారు. ఇలా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి ఒకరో ఇద్దరో దాదాపు 100 మందికి పైగా జ్వరాలు, ఒళ్లు నొప్పులతో బాధపడుతున్నారు.

వైద్య శిబిరం

బండ్లమూడి పీహెచ్‌సీ వైద్యులు విజయశ్వేత ఆధ్వర్యంలో దేవరపాలెం పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 12 మందికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. నొప్పులతో బాధపడుతున్న వారికి మందులు అందించారు.


ఎటూ వెళ్లే దారిలేక కాలువలోనే నిల్వ ఉన్న మురుగు

ఇంటికి ఇద్దరు ముగ్గురు బాధపడుతున్నారు :

విషజ్వరాలతో దేవరపాలెంలో ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున బాధపడుతున్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారు నడవలేక, కాళ్లు, ముఖం వాచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డాక్టర్లు వచ్చి మొక్కుబడిగా వైద్య పరీక్షలు నిర్వహించి వెళ్లిపోయారు.

కొత్తపల్లి విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఆర్టీసీ డ్రైవర్, దేవరపాలెం

జ్వరాలు తగ్గినా నొప్పులుంటాయి :

విషజ్వరాలు వచ్చిన వారికి తగ్గిన తర్వాత కూడా నాలుగైదు రోజుల పాటు కాళ్లు, చేతులు, మణికట్టు వద్ద నొప్పులు ఉంటాయి. దేవరపాలెంలో విషజ్వరాలను దృష్టిలో ఉంచుకొని మెడికల్ క్యాంప్ నిర్వహించాం. దాదాపు 50 మందికి చికిత్స అందించాం. వారిలో 12 మందికి జ్వరాలున్నట్లు గుర్తించాం.

డాక్టర్ విజయశ్వేత, బండ్లమూడి పీహెచ్‌సీ

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

– తపాలా శాఖ జీడీఎస్‌ల డిమాండ్


ఆందోళనకు దిగిన జీడీఎస్‌లు

ఒంగోలు సబర్బన్ : కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని తపాలా శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తపాలా శాఖ కార్యాలయం ఎదుట శుక్రవారం మూడో రోజు కూడా ధర్నా కొనసాగింది. యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆల్ ఇండియా జీడీఎస్‌ల అసోసియేషన్ పిలుపు మేరకు ధర్నా చేపట్టామని చెప్పారు. కమలేష్ చంద్ర కమిటీ పది నెలల క్రితమే నివేదిక సమర్పించినా కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు స్పందించకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. కమిటీ సిఫార్సులను అమలు చేయకపోవటాన్ని నిరశిస్తూ దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నామని చెప్పారు. జీడీఎస్‌లకు 8 గంటలు పనికల్పించి రెగ్యులర్ చేయాలని కోరారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించటం ఆపాలని డిమాండ్ చేశారు. ధర్నాలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఈ.సత్యనారాయణ, కోశాధికారి ఎన్.బసవయ్య, ఖాసిం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా జయరామ్


నియామక పత్రం అందుకుంటున్న జయరామ్

ఒంగోలు కల్చరల్ : ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా ఒంగోలుకు చెందిన చలువాది జయరామ్‌ను నియమిస్తూ సంఘం అధ్యక్షుడు గునుపూడి భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని ఆయన జయరామ్‌కు అందజేశారు. చలువాది బదరీనారాయణ, పెనుగొండ సుబ్బారావు, బియ్యపు శంకరరావు, రవ్వా సుబ్బారావు, బి.గౌరీశంకర్, జె.రాధారమణ గుప్తా తదితరులు పాల్గొని జయరామ్‌ను అభినందించారు.

గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ

ఒంగోలు సెంట్రల్ : ఐటీడీఏ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కడప జిల్లాల్లోని గిరిజన నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను ఉచితంగా ఇవ్వనున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.లక్ష్మీసుధ తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అకౌంట్స్ అసిస్టెంట్ ట్యాలీపై 3 నెలల పాటు శిక్షణ ఉంటుందని, 15 మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులకు వయసు 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలన్నారు. ఇంటర్ విద్యార్హత కూడా ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న గిరిజన అభ్యర్థులు మీ సేవ ద్వారా జారీ చేసిన కుల, ఆదాయ, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో పాటు, 2 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డు నకలుతో ఈ నెల 21వ తేదీన నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం ఎర్రగుంట యూత్ ట్రైనింగ్ సెంటర్‌కు పర్సనల్ లగేజీతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు 8187899877 నంబర్‌లో ఐటీడీఏ మేనేజర్‌ను సంప్రదించాలని లక్ష్మీసుధ వివరించారు.

ఒంగోలులో అందరికి..

గ్రామీణాభివృద్ధి సంస్థ, స్వయం ఉపాధి సంస్థ, రూడ్‌సెట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు కంప్యూటర్‌లో ట్యాలీపై ఒంగోలులో ఉచితంగా శిక్షణను ఇవ్వనున్నట్లు రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ డీవీ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే నెల 11వ తేదీ నుంచి 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు జిల్లాకు చెందిన వారై ఉండాలని, ఇంటర్ కామర్స్ చదివి ఉండాలని, 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు ఉండాలని చెప్పారు. కంప్యూటర్, కామర్స్‌లో కనీస పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి కల్పించనున్నామన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు పూర్తి బయోడేటాతో దరఖాస్తులు డైరెక్టర్ రూడ్‌సెట్ సంస్థ, టీటీడీసీ కాంపౌండ్, భాగ్యనగర్ 4వ లైను, ఒంగోలు అనే చిరునామాకు వచ్చే నెల 5వ తేదీ లోపు పంపాలని సూచించారు. ఇతర వివరాలకు 9666023985 నంబర్‌ను సంప్రదించాలని వేణుగోపాల్ కోరారు.

పనిచేయని బోర్‌వెల్స్‌పై యంత్రాంగం దృష్టి

- డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు
- రోజువారీ నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశం

ఒంగోలు టౌన్ : వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలోని బోర్‌వెల్‌లో రెండేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు పడిన సంఘటనలు జిల్లాలో ఎక్కడా జరగకుండా ఉండేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఎక్కడైనా పనిచేయని బోర్‌వెల్స్ తెరిచి ఉంటే యుద్ధప్రాతిదికన వాటిని మూసివేయించాలని కలెక్టరేట్ నుంచి శుక్రవారం సాయంత్రం ఆదేశాలు వెళ్లడంతో క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తమయ్యారు. అందులో భాగంగా కందుకూరు డివిజన్‌లో పనిచేయని 33 బోర్‌వెల్స్ గుర్తించి వాటిని మూసివేశారు. పనిచేయని బోర్‌వెల్స్ ఎక్కడైనా ఉంటే వెంటనే సమాచారం అందించేందుకు మూడు డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ఒంగోలులోని కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ 1077, కందుకూరు ఆర్డీఓ కార్యాలయంలో 88866 16080, మార్కాపురం ఆర్డీఓ కార్యాలయంలో 08596- 222008 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. పనిచేయని బోర్ వెల్స్ ఉంటే వెంటనే సమాచారం అందిస్తే యంత్రాంగం యుద్ధప్రాతిపదికన అక్కడకు చేరుకొని వాటిని మూసివేస్తుంది.

రోజువారీ నివేదికలు అందించాలి : కలెక్టర్

జిల్లాలో పనిచేయని బోర్‌వెల్స్‌ను గుర్తించి ఎన్ని మూసివేశారో రోజువారీ నివేదికలు అందించాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశించారు. తహసీల్దార్లు సంబంధిత ఆర్డీఓలకు, ఆర్డీఓలు జిల్లా రెవెన్యూ అధికారికి, జిల్లా రెవెన్యూ అధికారి జాయింట్ కలెక్టర్‌కు ప్రతిరోజూ నివేదికలు అందించాలని చెప్పారు. పనిచేయని బోర్‌వెల్స్ మూసివేయకుండా ఉన్నట్లు తెలిసి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనిచేయని బోర్‌వెల్స్ మూసివేయకుండా అలాగే ఉంచిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కాలువలో యువకుడి గల్లంతు


బాధితుడిది విజయనగరం జిల్లా

కొత్తపట్నం : పనిలో చేరేందుకు వచ్చిన యువకుడు కాలువలో గల్లంతయ్యాడు. ఈ సంఘటన బీరంగుంట ఉప్పు నీటి కాలువలో గురువారం జరగగా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం కొండపెనిడి గ్రామానికి చెందిన తోయేటి జగ్గారావు (25) రొయ్యల చెరువుల్లో పని చేసేందుకు ఈ నెల 17న బీరంగుంట చెరువుల వద్దకు వచ్చాడు. అతడితో పాటు అదే గ్రామానికి చెందిన ఎం.మోహన్ కూడా ఉన్నాడు. ఇప్పటికే వారి బంధువులు కొందరు రొయ్యల చెరువుల్లో పనికి కుదిరారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో జగ్గారావు ఒంటరిగా బకింగ్ హోమ్ కాలువ నుంచి రొయ్యల చెరువులకు ఉప్పు నీటి కాలువ వెంబడి వెళ్లాడు. మధ్యాహ్నం దాటినా అతడి ఆచూకీ తెలియక పోవడంతో స్నేహితుడు మోహన్ అప్రమత్తమయ్యాడు. కాలువ వెంబడి చూసుకుంటూ వెళ్లాడు. కాలువలో ఖైనీ ప్యాకెట్ తేలుతూ కనిపించింది. నీటిలో గల్లంతై ఉంటాడని అనుమానించి జగ్గారావు బంధువులకు సమాచారం ఇచ్చాడు. బంధువులు వచ్చి శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వి.ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. స్నేహితుడు మోహన్, గ్రామస్తులను విచారించారు. అప్పటికే చీకటి పడటంతో జగ్గారావు ఆచూకీ కోసం శనివారం గాలించాలని పోలీసులు, అధికారులు నిర్ణయించారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

ఒంగోలులోని బుక్ షాపుల ఫోన్ నంబర్లు

శ్రీ శ్రీనివాసా అండ్ కో, గాంధీరోడ్డు–	08592–232607
శ్రీనివాసా ఎంటర్ ప్రైజెస్, కర్నూల్‌రోడ్డు–	239525
ప్రసాద్ బుక్ డిపో–	233984
శ్రీబాలాజీ బుక్ డిపో–	232235
విజయ ఎంటర్‌ప్రైజెస్, కర్నూల్‌రోడ్డు–	236987
రాజరాజేశ్వరి బుక్‌డిపో, కర్నూల్‌రోడ్డు–	234274
సురేష్ బుక్‌డిపో, ట్రంక్‌రోడ్డు–	234314
జయ ఎంటర్‌ప్రైజెస్, ట్రంక్‌రోడ్డు–	233405
విజయ బుక్‌డిపో, నియర్ బాలకృష్ణా థియేటర్–	237428
కీర్తి ఎంటర్‌ప్రైజెస్– నెల్లూరు బస్టాండు ఎదురు–	234865
శ్రీమారుతీరాం ఎంటర్‌ప్రైజెస్, ట్రంకురోడ్డు–	236704
శ్రీవెంకటేశ్వరా బుక్‌డిపో, గాంధీరోడ్డు–	232176
శ్రీ నిరంజన్ బుక్స్ అండ్ స్టేషనరీ, అంజయ్యరోడ్డు–	231807
స్టూడెంట్ బుక్ సెంటర్, ట్రంకురోడ్డు–	281145
చిన్నశెట్టి బుక్ సెంటర్, ట్రంకురోడ్డు–	229697.

ఆటోమొబైల్స్

పయనీఆర్ ఆటోమోటివ్స్	226344
రాజు ఆటోమొబైల్స్	237104
శివశక్తి ఆటోమొబైల్స్	233243
ఎంఆర్ బ్రదర్స్ ఆటోమొబైల్స్	237544
పయనీర్ ఆటోమొబైల్స్	234979
కళ్యాణం ఆటోట్రేడర్స్	280979
స్నేహ ఆటోమొబైల్స్	224808
వంశీ ఆటోమొబైల్స్	239495
శ్రీసాయిరామ ఆటోమొబైల్స్	236359
జయభారతి ఆటోమొబైల్	234568
కుమార్ ఆటో ఎలక్ట్రానిక్స్	234179
హమీద్ ఆటోమొబైల్స్	234004
లీడర్ ఆటోమొబైల్స్	231008
ఎం.జి. బ్రదర్స్ ఆటోమొబైల్స్	238027
శ్రీ రామ ఆటోమొబైల్స్	239266
సుదర్శన్ ఆటోమొబైల్స్	238535
అప్సర ఆటోమొబైల్స్	237454
సిటిజన్స్ ఆటోమొబైల్స్	233454
శ్రీ గాయత్రి ఆటోమొబైల్స్	236862
విజయ ఆటోసేల్స్ కార్పోరేషన్	234944
శ్రీ గణేష్ ఆటోమొబైల్స్	220219
రాజు ఆటోమొబైల్స్	237104
శ్రీనివాస ఆటోమొబైల్స్	220468
భారత్ ఆటోమొబైల్స్	238156
మయూరి ఆటోమొబైల్స్	238696
మికో ఇండస్ట్రీయల్ లిమిటెడ్	234335
విష్ణుప్రియ టివిఎస్, ఒంగోలు	235551/235559
పయనీర్ హోండా	98481 05448
శ్రీ లక్ష్మి ఆటో ఏజెన్సీ	282877
షైన్ ఇంజినీరింగ్ కంపెనీ	200304
పయనీర్ ఆటోవరల్డ్ గుంటూరు ప్రైవేట్ లిమిటెడ్	91000 25033
పయనీర్ ఆటోవరల్డ్	88866 65448
శ్రీ లీలా ఆగ్రో సర్వీసెస్	85007 95541

షాపింగ్ మాల్స్

కళానికేతన్ –	223666
సిరికళా షాపింగ్‌మాల్–	225001, 225002
అంబికా లైఫ్‌స్టైల్–	221525, 237196

ఫర్నీచర్‌మాల్

డమ్‌రో–	280500
ఫర్నీచర్‌వరల్డ్–	644611, 283254

జ్యూవెలర్స్ షాపులు

అన్నమయ్య జ్యూవెల్స్–	280256
నల్లమల్లీస్ గోల్డ్ హౌస్ –	223425
శివశంకరీ జ్యూవెలర్స్–	239011
శ్రీను జ్యూవెలర్స్	232376
మధురిమ సిల్వర్‌మార్ట్–	237248
కె.వి. జ్యూవెలర్స్–	227526
హరిప్రియ జ్యూవెలర్స్–	238089
విశ్వనాధ్ జ్యూవెలర్స్ –	236971
వెంకటసాయి సిల్వర్‌మార్ట్ –	237179
కె.కె. డైమండ్ హాల్ –	234280
గుప్తాస్ గోల్డ్ హౌస్ –	233810
ఎస్ఎస్ జ్యూవెలర్స్–	232385
రాజు జ్యూవెలర్స్–	232570
రవి జ్యూవెలర్స్–	236559
బిఎంఆర్ జ్యూవెలర్స్–	232571, 220751
ఆర్‌కె జ్యూవెలర్స్–	236305

ఒంగోలులోని హోటళ్లు

మౌర్య–	235656
పూర్ణిమ–	236666
అభిలాష్–	234171
అంజతా–	233236
హిందూస్తాన్–	233023
హర్ష–	234258
నవభారత్–	233399
రాజధాని–	233681
సాగర్–	232432
శ్రీ కన్య లాడ్జి–	233240
సరోవర్–	284001, 284002, 284003
వైష్ణవి–	231069
అలంకార్ లాడ్జి–	233219
మానస లాడ్జి ఎ/సి–	283181, 283182
అంజతా లాడ్జి–	234482
అన్నపూర్ణ లాడ్జి–	233264
అశోక్ లాడ్జి–	234275
బాలాజీ లాడ్జి –	233183
హనుమాన్ లాడ్జి–	233141
మనోరమ లాడ్జి–	233280
శ్రీలేఖ లాడ్జి–	233366
అపూర్వ–	233785
ఆర్యభవన్–	236185
శ్రీనివాసా–	232117
మురారి గార్డెన్ రెస్టారెంట్–	99492 34444
మోహన్ లాడ్జి–	280320
కోలాస్ –	232045

ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్‌నీడ్స్

సూర్య ఎలక్ట్రానిక్స్–	237405	మోడరన్ ఎలక్ట్రానిక్స్ –	233683
దీప్తి ఎలక్ట్రానిక్స్–	221047	సాయి ఎలక్ట్రానిక్స్–	233274
దేవత ఎలక్ట్రానిక్స్ –	223577	లతీఫ్ ఎలక్ట్రానిక్స్–	234505
వినీల ఎలక్ట్రానిక్స్–	235062	నరేంద్ర ఎలక్ట్రానిక్స్–	233491
సుకుమార్ ఎలక్ట్రానిక్స్–	236131	చైతన్య ఎలక్ట్రానిక్స్–	233762
నవత ఎలక్ట్రానిక్స్–	234234	శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్–	232944
క్రోన్ విజన్ –	236814	ఇస్మాయిల్ ఎలక్ట్రానిక్స్–	236703
శ్రీనివాస రేడియో హోమ్–	232545	కృష్ణసాయి ఎలక్ట్రానిక్స్–	236690
హరి టి.వి.హోమ్–	234206	వల్లూరమ్మ ఎలక్ట్రానిక్స్–	22060
సిసికెఆర్ హోమ్–	223007	మాధవి ఎలక్ట్రానిక్స్–	238292
క్వాలిటీ ఎలక్ట్రానిక్స్ –	233539	ఎస్ఆర్ ఎలక్ట్రానిక్స్–	226279
శ్రీ సాయి ఎలక్ట్రానిక్స్–	230797	రవి ఎలక్ట్రానిక్స్–	236241
ప్రొఫెషినల్ ఎలక్ట్రానిక్స్–	235740	ఓ.కె. ఎలక్ట్రానిక్స్–	237115
వీడియో ఎలక్ట్రానిక్స్–	236591	సత్యనారాయణ ఎలక్ట్రానిక్స్–	232319
హరి ఎలక్ట్రానిక్స్–	236481	గాయత్రి ఎలక్ట్రానిక్స్–	234217
గుడ్‌విల్ ఎలక్ట్రానిక్స్–	234237	శ్రీ గాయత్రి ఎలక్ట్రానిక్స్–	232119
విజయ ఎలక్ట్రానిక్స్–	232275	విజయసారధి ఎలక్ట్రానిక్స్ –	233683
శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రానిక్స్–	234325	సమీరా ఎలక్ట్రానిక్స్ –	231727
విజయమాధురి ఎలక్ట్రానిక్స్–	233945	శ్రీ గణేష్ ఎలక్ట్రానిక్స్–	237627
అలీ ఎలక్ట్రానిక్స్–	233827	డిజిటల్ స్క్వేర్–	232620

బుల్లితెర


www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	ఈట్ అవుట్
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	సరదాగా కాసేపు
రా.08.30	బతుకు చిత్రం
రా.09.00	న్యూస్ 360
రా.09.30	జ్యాక్ బాక్స్
రా.10.30	మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

ప్రకాశం వాతావరణం

గరిష్టం : 31.1° | కనిష్టం : 25.8°



నేడు : గాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉదయం కాస్త వేడిగా ఉంటుంది.
గరిష్టం 32 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



రేపు : అక్కడక్కడా జల్లులు పడవచ్చు. చిరుగాలులు వీయవచ్చు. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఉక్కపోతగా ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 26 డిగ్రీలు.



సోమవారం : బలమైన గాలులు వీయవచ్చు. సౌకర్యవంతమైన ఉదయం. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డిగ్రీలు, కనిష్టం 25 డిగ్రీలు.

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : ఒంగోలు - శ్రీనివాసరావు : 9705347541 ; ఒంగోలు టౌన్ - కిషోర్ : 9705347546 ; ఒంగోలు క్రైం - మాల్యాద్రి : 9951760678 ; ఒంగోలు సెంట్రల్ - సువర్ణరాజు : 9063790999 ; ఒంగోలు టూటౌన్ - ఏడుకొండలు : 9618874024 ; ఒంగోలు అర్బన్ - రామకృష్ణ : 8520084565 ; ఒంగోలు కల్చరల్ - ఎంవీఎస్ శాస్త్రి : 9948409528; ఒంగోలు రూరల్ - కరుణాకర్ : 9959590335 ; కొత్తపట్నం - వెంకట్రావు : 9963873908



గుంతలో పడితే గోవిందా..!

- ప్రమాదకరంగా మారిన నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు
- నిత్యం ప్రయాణికులకు గాయాలు
- నిద్రమత్తు వీడని జాతీయరహదారి అధికారులు

ఒంగోలు:

టంగుటూరు మండలం సూరారెడ్డిపాలెం జాతీయ రహదారి పక్కన పడమర వైపు ఉన్న సర్వీసు రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. సర్వీస్ రోడ్డుకు ఒక వైపు హైవే, రెండో వైపు నివాసాలు ఎత్తుగా ఉండడంతో సర్వీస్ రోడ్డు కాస్తా పల్లంగా ఉండిపోయింది. ఈ క్రమంలో వర్షం కురిసినపుడు రెండు వైపుల నుంచి వస్తున్న నీరు సర్వీస్ రోడ్డుపైనే నిలిచిపోతుంది. సైడు కాలువల నిర్మాణం జరగకపోవడంతో నీరు మొత్తం పెద్ద ఎత్తున నిలిచిపోయి రహదారి నీటిమయమవుతోంది. అయితే ఇటీవల ఇక్కడే ఉన్న ఒక స్కూలు భవనం ఎదురుగా సర్వీస్ రోడ్డులో దాదాపు ఒకటిన్నర నుంచి రెండు అడుగుల లోతు గుంతలు మూడు ఏర్పడ్డాయి. ఈ రహదారిలో నిత్యం ప్రయాణించే ఆటోవాలాలు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు అక్కడకు రాగానే అత్యంత నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో బస్సుకు అడుగుభాగంలోని కమాన్ కట్టలు విరుగుతాయోమోనన్న భయం బస్సు డ్రైవర్లను ఆందోళనను గురిచేస్తుంది.

ద్విచక్రవాహనదారులకు చుక్కలు

ఈ రోడ్డు మార్గంలో వెళ్లే ద్విచక్రవాహనదారులు, ఆటోవాలాలు, ఇతర వాహనదారులకు చుక్కలు కనబడుతున్నాయి. నీటిలోనే వెళుతున్నామనుకుంటూ జాగ్రత్తగా వెళుతున్నా ఒక్కసారిగా వాహనం గుంతలోకి దిగబడిపోవడంతో బండి అదుపు తప్పి వాహనదారులు పడిపోతున్న సంఘటనలు నిత్యకృత్యమైంది. ఇక వర్షం పడినపుడు గుంతలు కనపడకపోవడంతో మరింత ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికై నా జాతీయ రహదారి అధికారులు నిద్రమత్తు వీడి ప్రమాదాల నివారణకు తక్షణం చర్యలు చేపట్టాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.




సూరారెడ్డిపాలెం నేషనల్ హైవే పక్కన ప్రమాదకరంగా మారిన సర్వీస్ రోడ్డు



గుంతల రోడ్డుపై అతి జాగ్రత్తగా వెళుతున్న ఆర్టీసీ బస్సు

మొక్కలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి

దశరాజుపల్లె(ఒంగోలు రూరల్): మొక్కలను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయనీ ఏపీఎం విజయకుమారి అన్నారు. మండలంలోని దశరాజుపల్లెలో ఇంటర్నల్ రోడ్ల పక్కన కిలోమీటరు అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా 400 మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొక్కలను పెంచితే వర్షాలు సకాలంలో కురుస్తాయనీ, అధిక ఉష్ణోగ్రతలు ఉండవన్నారు. కార్యక్రమంలో సీసీ సీహెచ్ శ్రీనివాసులు, వీఓ అధ్యక్షురాలు వనితాదేవి పాల్గొన్నారు.

నగరంలో నీటి సమస్యను పరిష్కరించాలి

ఒంగోలు టౌన్: నగరంలోని ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన సాగర్ నీటిని విడుదల చేయాలని సీపీఐ నగర కార్యదర్శి ఉప్పుటూరి ప్రకాశరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నగరంలోని సమ్మర్ స్టోరేజీలు నీరు అడుగంటి పోతుంటే మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఐదారురోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికై నా ప్రజాప్రతినిధులు స్పందించి సాగర్ నీటిని విడుదల చేయించాలన్నారు.

సంఘమిత్రలో ఎంఆర్ఐ స్కానింగ్ ప్రారంభం



ఎంఆర్ఐ స్కాన్‌ను ప్రారంభిస్తున్న దుంపా పట్టాభిరామిరెడ్డి

ఒంగోలు సెంట్రల్ : స్థానిక సంఘమిత్ర హాస్పిటల్‌లో 1.5 టెస్లా ఎంఆర్ఐ స్కానింగ్‌ను డాక్టర్ తిరుమలరెడ్డి, దుంపా పట్టాభి రామిరెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం యూరాలజీ విభాగంలో లేజర్ కిరణాల ద్వారా కిడ్నీలోని రాళ్లను తొలగించే అధునాతన చికిత్సను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమల రెడ్డి మాట్లాడుతూ సంఘమిత్ర హాస్పిటల్ ఆరేళ్లు పూర్తి చేసుకుందని, జిల్లా ప్రజలకు పలు సూపర్ స్పెషాలటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు వెల్లడించారు. డాక్టర్ తిరుమల రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికి ఎస్ఎస్ఎన్ చేయూత

ఒంగోలు:

సంతనూతలపాడులోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన చిన్నారి కిడ్నీ వ్యాధితో బాధపడుతుందని తెలుసుకుని స్థానిక ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీ విద్యార్థులు శుక్రవారం తమ పాకెట్ మనీని రూ.6వేలు వసూలు చేసి చిన్నారి తల్లికి అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఈపూరి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఇస్తర్ల శివ అనే ఆరేళ్ల బాలిక సంతనూతలపాడులో ఒకటో తరగతి చదువుతుంది. అయితే ఆమెకు కిడ్నీ వ్యాధి ఉందని తెలియడంతో వారికి కొంతమేర ఆర్థిక సాయం అందించాలని తాము భావించామన్నారు. ఈ మేరకు కాలేజీలో అధ్యాపకులు, విద్యార్థులు కలసి రూ.6వేలు వసూలు చేసి తమ కాలేజీలో బాలిక తల్లికి అందించడం జరిగిందన్నారు. బాలికకు చేయూత ఇవ్వదలిచిన దాతలు ఫోన్ : 9676762985 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఎస్ఎస్ఎన్ కాలేజీ ఎన్ఎస్ఎస్ అధికారులు టి.రాజేంద్ర బాబు, ధనగోపాల్‌రెడ్డి, సీహెచ్ శివజ్యోతి పాల్గొన్నారు.



చిన్నారి తల్లికి ఆర్థిక సాయం అందజేస్తున్న ఎస్ఎస్ఎన్ ప్రిన్సిపాల్ ఈపూరు బ్రహ్మారెడ్డి

మంత్రి ఆదిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఒంగోలు టౌన్: ఆదివాసీలు, దళితుల మనోభావాలను కించపరిచేలా వ్యవహరించిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘం(మైదానం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాం శ్రీనివాసరావు, జేడబ్ల్యూసీ ప్రధాన కార్యదర్శి ఎం.విష్ణునాయక్ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజనులకు తెలివి తేటలు లేవంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారని, మంత్రులు కూడా ఆయన బాటే పట్టారన్నారు. గిరిజనులకు విద్య, వైద్యం అందించాల్సిన పాలకులు వాటిని నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికై నా పాలకులు ప్రజల మనోభావాలు దెబ్బ తినకుండా వ్యవహరించాలని లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం

త్రోవగుంట(ఒంగోలు రూరల్): రాష్ట్ర మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఒంగోలు రూరల్‌లోని త్రోవగుంట జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వెంటనే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తొట్టెంపూడి యలమంద, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ గొలిమి వినోద్‌కుమార్, నావూరి ఉత్తమ్‌కుమార్, తలతోటి అజయ్‌బాబు, గోను వెంకటసుబ్బయ్య, గోతగాని శ్రీను పాల్గొన్నారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.



త్రోవగుంటలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పీటీసీ ప్రిన్సిపాల్‌గా రామాంజనేయులు



ఒంగోలు క్రైం: పోలీస్ ట్రైనింగ్ కాలేజీ(పీటీసీ)ప్రిన్సిపాల్‌గా జి.రామాంజనేయులు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. గుంటూరు రూరల్ ఏఎస్పీ(అడ్మిన్)గా పనిచేస్తున్న రామాంజనేయులును రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు బదిలీ చేశారు. దీంతో ఆయన ఒంగోలులోని పీటీసీకి చేరుఉని బాధ్యతలు స్వీకరించారు. రామాంజనేయులు గతంలో మార్కాపురం డీఎస్పీగా పనిచేశారు. మార్కాపురంలో పనిచేస్తున్న సమయంలోనే ఆయన పదోన్నతి పొందారు. అనంతరం పలు జిల్లాల్లో పనిచేసి ఏఎస్పీ హోదాలో తిరిగి ప్రకాశం జిల్లాకు వచ్చారు.

మద్యంపై దండెత్తిన విద్యార్థినులు

– బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాట్ల అడ్డగింత



ఫెన్సింగ్ రాళ్లను తొలగిస్తున్న విద్యార్థినులు

ఒంగోలు క్రైం : స్థానిక కర్నూలు రోడ్డులోని ఆంధ్రకేసరి నగర్ రెండో లైన్‌లో బార్ అండ్ రెస్టారెంట్ కోసం చేస్తున్న ఏర్పాట్లను డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, విద్యార్థినుల, విద్యార్థులు శుక్రవారం అడ్డుకున్నారు. రెస్టారెంట్ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ రాళ్లను విద్యార్థినులు పీకి పక్కన పడేశారు. రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే ఊరుకు నేదిలేదని హెచ్చరించారు. డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి కేఎఫ్ బాబు మాట్లాడుతూ బార్ అండ్ రెస్టారెంట్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత కేబినెట్‌లో స్థానిక ప్రజలు మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు వద్దంటూ ఆందోళనలు చేయడంతో స్పందించిందని గుర్తు చేశారు. గుడి, బడి, ఆస్పత్రులు, హాస్టళ్లు ఉన్న ప్రాంతాల్లో అనుమతులు ఇవ్వటం సరైన పద్ధతి కాదన్నారు. ఇక్కడ బార్ అండ్ రెస్టారెంట్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పర్యాటక దినోత్సవ పోటీలకు అంతా సిద్ధం

ఒంగోలు కల్చరల్: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహించనున్నట్లు రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. శివాజీ శుక్రవారం వెల్లడించారు. పోస్టర్ పెయింటింగ్, పత్ర సమర్పణ, క్విజ్, ఫొటోగ్రఫీ అంశాల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. విజేతలకు సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవంనాడు విజయవాడలో బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. ప్రకాశం జిల్లాలో పోటీల నిర్వహణకు సంబంధించిన పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ ఉదయం 10.30కు ఒంగోలులోని ఏఎన్‌యూ పీజీ సెంటర్‌లో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి. కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. పోటీల తేదీ త్వరలో వెల్లడిస్తామన్నారు.

నోటు కొట్టు..ప్రమోషన్ పట్టు!

- ఎయిడెడ్ టీచర్ల పదోన్నతుల వ్యవహారంలో చేతులు మారుతున్న డబ్బు
- విద్యాశాఖలో హెచ్చుమీరిన దిగువస్థాయి సిబ్బంది చేతివాటం
- అధికారుల పేరుతో అడ్డగోలు వసూళ్లు
- చేయి తడిపిన ఫైళ్లకు వెంటనే మోక్షం

ఒంగోలు :

ఎయిడెడ్ పాఠశాలల్లోని పదోన్నతుల వ్యవహారంలో విద్యాశాఖ అధికారులు చేతివాటం ప్రారంభించారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ ఏడాది జనవరిలో అప్పటి జిల్లా విద్యాశాఖ అధికారి డి.వి సుప్రకాష్ అవినీతి అధికారుల ఉచ్చులో చిక్కి సస్పెన్షన్‌కు గురికావడంతో కొంతకాలం పాటు చేతివాటానికి బ్రేక్ పడినట్లైంది. ఈ నేపథ్యంలో పదమూడు సంవత్సరాలుగా పదోన్నతుల కోసం వేచి ఉన్న ఎయిడెడ్ విద్యాసంస్థలోని సిబ్బంది ఆతృతను సొమ్ము చేసుకునేందుకు విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది చేతివాటం చూపిస్తున్నారని అంతా విమర్శస్తున్నారు.

ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో..

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పదోన్నతులను నిలుపుదల చేస్తూ 2004 అక్టోబరు 10న 18836 నంబరు పేరుతో మెమో విడుదలైంది. దీంతో 2005లో ఎయిడెడ్ ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పు ఉపాధ్యాయులకు అనుకూలంగా వచ్చింది. దీంతో ప్రభుత్వం ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పదోన్నతులకు పచ్చజెండా ఊపింది. ఈ మేరకు జీఓ ఎంఎస్ నెంబర్ 40 విడుదలైంది. దీని ప్రకారం ఈనెల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పదోన్నతులు భర్తీచేయాలి. అయితే ఒక ప్రభుత్వ, స్థానిక విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సాధారణ బదిలీల ప్రక్రియ తెరపైకి రావడంతో ఎయిడెడ్ ప్రక్రియ మందగించింది.



దీంతో తిరిగి ఎటువంటి ఉత్తర్వులు వస్తాయో అనే ఆందోళన ఎయిడెడ్ విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయుల్లో నెలకొంది. దీంతో త్వరితగతిన ఫైలును ఆర్‌జేడీ కార్యాలయానికి పంపేందుకు ఒత్తిడి తేవడం ప్రారంభించారు. ఇది చివరకు విద్యాశాఖ కార్యాలయంలోని పలువురు ఉద్యోగులకు వరంగా మారింది.

చేతివాటం ఇలా..

తొలుత ఈ ఫైలు ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి డీఈఓ కార్యాలయానికి చేరాలి. దీనికోసం ఉప విద్యాశాఖ అధికారుల కార్యాలయాల్లోని ఉద్యోగులు కనీసం రూ. 5వేల చొప్పున వసూళ్లకు దిగినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడ నుంచి ఫైలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి చేరుతుంది. ఇక్కడ కొంతమంది దళారీలు తయారయ్యారని, వారు ఉపాధ్యాయులను ఆకట్టుకొని ఫైలును వేగవంతం చేపిస్తామంటూ ఆశచూపుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ వ్యవహారంలోనే ఒక పాఠశాలలో నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను కూడా ప్రలోభ పెట్టేందుకు యత్నించారు. అయితే ఆయన మాత్రం తనకు పదోన్నతి వల్ల వచ్చే లాభం కంటే మీరు అడుగుతున్న మొత్తమే ఎక్కువగా ఉంటుందని.. వారి డిమాండ్‌ను తిరస్కరించినట్లు చర్చ జరుగుతోంది. అయితే కొంత మంది మాత్రం అడ్డదారిలో ఆశచూపించి ఫైళ్లను ఇప్పటికే వేగవంతం చేయించుకున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కేవలం ఒత్తిళ్లు, చేతివాటం కలిగిన వారికి సంబంధించి ఫైళ్లు మాత్రమే ఎక్కువ శాతం ఆర్‌జేడీ కార్యాలయానికి వెళుతున్నాయని, లేకుంటే డీఈఓ కార్యాలయంలోనే ఉండిపోతున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలో దాదాపు వందమంది వరకు పదోన్నతుల కోసం వేచి ఉన్న దశలో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

త్రీమెన్ కమిటీ?

ఇది పలు ఉపాధ్యాయ సంఘాలకు కూడా తలనొప్పిగా మారింది. ఈనెల 23వ తేదీలోపు అన్ని ఫైళ్లు తప్పనిసరిగా ఆర్‌జేడీ కార్యాలయానికి వెళతాయని, ఎందుకు మీలోమీరు పోటీపడి చేతివాటం ప్రదర్శిస్తున్నారంటూ అడిగినట్లు సమాచారం. ముగ్గురు వ్యక్తులు త్రీమెన్ కమిటీగా ఏర్పడి జిల్లా విద్యాశాఖ కార్యాలయంతోపాటు ఆర్‌జేడీ కార్యాలయంలో చేతివాటంకు సంబంధించి ఎంత చెల్లించాలో ముందస్తుగానే హెచ్చరిస్తున్నట్లు తెలుస్తోంది.

ఒక్క రూపాయి ఇవ్వవద్దు:

ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పదోన్నతుల ప్రక్రియకు సంబంధించి ఎవ్వరూ ఒక్కరూపాయి కూడా చెల్లించవద్దు. పదోన్నతుల ప్రక్రియ ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నా మరో వారం రోజుల్లో పూర్తవుతుంది. అందరికీ న్యాయం జరిగేలా ఏపీ టీచర్స్‌గిల్డ్ కృషి చేస్తుంది.

– సీహెచ్.ప్రభాకరరెడ్డి: ఏపీ టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటాం:

ఎయిడెడ్ పదోన్నతుల ప్రక్రియకు సంబంధించి జాప్యానికి కారణం ఇటీవలి వరకు జరిగిన కౌన్సెలింగ్. ఈ ప్రక్రియకు సంబంధించి ఇంతవరకు నావద్దకు ఎటువంటి ఫిర్యాదురాలేదు. నాకు రాతపూర్వకంగా ఎవరైనా ఫిర్యాదు ఇస్తే తక్షణ చర్యలు తీసుకుంటా. దాంతోపాటు ఈ ఆరోపణలకు సంబంధించి కూడా తక్షణమే దృష్టిసారించి నిజానిజాలను నిగ్గు తేలుస్తా.

– బి.విజయభాస్కర్, డీఈఓ

వివేకానందుడు స్ఫూర్తి ప్రదాత



తానా అధ్యక్షుడుని సన్మానిస్తున్న దృశ్యం



దేశభక్తి గీతాలకు నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

తానా అధ్యక్షుడు సతీశ్ వేమన

కందుకూరు :

కలల్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించు అన్న స్వామి వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అధ్యక్షుడు సతీశ్ వేమన అన్నారు. స్టెప్ ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి యువజనోత్సవాలను శుక్రవారం స్థానిక ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉన్నత చదువులతో పాటు సంపాదనకు సైతం అవకాశం ఉంటుందన్నారు.

యువత దీన్ని ఉపయోగించుకుని తిరిగి మాతృభూమి సేవ చేయాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అమెరికాలోని తెలుగు వారి సంక్షేమం కోసం తానా ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, తెలుగు రాష్ట్రాల్లో సైతం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. గ్రామీణ ప్రాంతంలో యువత ఉపాధి కోసం ఎయిర్‌టెల్ కాల్ సెంటర్ ప్రారంభించిన ప్రకాశం యాజమాన్యాన్ని అభినందించారు. స్టెప్ సీఈఓ రవి మాట్లాడుతూ యువతలో దాగి ఉనన నైపుణ్యాలను వెలికి తీయడానికి నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ట్రెజరర్ కంచర్ల శ్రీకాంత్, తానా సభ్యులు వడ్లమూడి విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ యాజమాన్యాలు ప్రతిపాదనలు పంపాలి

ఒంగోలు:

జిల్లాలోని ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల భర్తీ, పదోన్నతులు, మరియు అబ్జార్సన్స్ ప్రతిపాదనలు తక్షణమే పంపాలని డీఈఓ బి. విజయ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యాశాఖకమిషనర్ సూచించిన ఉత్తర్వులు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత మండల విద్యాశాఖ అధికారి లేదా ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయాలకు పంపాలని చెప్పారు. సరైన ప్రతిపాదనలు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి పంపితే నిబంధనల మేరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల యాజమాన్యాలు అభ్యర్థుల నుంచి సొమ్ము వసూలు చేసినా, ఇతర ఎలాంటి ఆరోపణలు వచ్చినా చర్యలు తప్పవన్నారు. డీఈఓ కార్యాలయంలో కూడా ఎటువంటి సొమ్ము చెల్లించనవసరం లేదని, మధ్యవర్తులు, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు.

సందేహాలు వద్దు.. సమస్యలు ఉంటే చెప్పండి:

కేవలం సందేహాలు తీసుకురావద్దని, సమస్యలు ఉంటే వాటిని వివరించాలని ఏపీ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విక్టర్ ఇమ్మానుయేలుకు డీఈఓ విజయ భాస్కర్ సూచించారు. ఎయిడెడ్ పోస్టుల పదోన్నతులకు సంబంధించి విద్యార్థుల సంఖ్యను పరిగణనలోనికి తీసుకోవడం జరగదన్నారు.

అదే విధంగా నాన్ టీచింగ్ స్టాఫ్ పదోన్నతుల ద్వారా ఎస్‌జీటీలుగా మారాలంటే అందుకు డీఈడీ అవసరంలేదన్నారు. డీఈడీ ప్రక్రియ 2008లో వచ్చిందని, అంతకు ముందుగానే ప్రస్తుతం పదోన్నతులు పొందే వారు ఉద్యోగాల్లో చేరి ఉన్నందున వారికి డీఈడీ కావాలని తాము డిమాండ్ చేయడంలేదన్నారు. ఇక స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధించి కూడా ఉత్తర్వుల ప్రకారమే తాము భర్తీ చేస్తాం తప్ప వాటిపై అనుమానాలు అవసరం లేదని సూచించారు. యాజమాన్యాల నుంచి సరైన సమాచారం రావడంలో జాప్యం జరుగుతున్నందున పదోన్నతుల ప్రక్రియలో జాప్యం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా విక్టర్ ఇమ్మానుయేల్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 20లోపు పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలని కమిషనర్ ఆదేశాలున్నాయని, అయితే ఆ ప్రక్రియలో జరుగుతున్న జాప్యంతోనే అవినీతి పెచ్చరిల్లిందన్నారు. ఒకరోజు ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పదోన్నతులకు కేటాయించాలని డీఈఓను కోరామన్నారు. ఒకే యాజమాన్య పరిధిలోని పఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను యాజమాన్యాలు అక్రమంగా బదిలీ చేస్తున్నాయని ఇటువంటి వాటిపై కూడా డీఈఓ దృష్టిసారించాలన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ కార్యాలయాలకు ఎన్ని ఫైళ్లు వచ్చాయి, వాటిలో ఎన్ని ఫైళ్లు ఆర్‌జేడీ కార్యాలయానికి చేరాయో బహిర్గతం చేయాలని కోరామన్నారు.

కోడలి చేతిలో గాయపడిన మామ మృతి

రాచర్ల (గిద్దలూరు) :

ఆస్తి విషయంలో వివాదం రేగి కోడలు రాడ్డుతో కొట్టడంతో తీవ్రంగా గాయపడిన మామ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని చోళ్లవీడులో గురువారం జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన మాడిశెట్టి చిన్న బాలయ్య (70) ఇంటి వద్ద ఉన్న స్థలాన్ని అతని అన్న కోడలు ఆదిలక్ష్మి ఆక్రమించి గ్రామానికి చెందిన నాగమ్మకు విక్రయించింది. నాగమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తుండగా బాలయ్య అడ్డుకున్నాడు. నెల రోజులుగా గ్రామంలో ఈ పంచాయితీ నడుస్తోంది. ఈ నేపథ్యంలో పది రోజుల క్రితం ఒకసారి మామ, కోడలి మధ్య వివాదం జరిగింది. ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. రాచర్ల పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ ఫిర్యాదు తీసుకోలేదని గిద్దలూరు సీఐకి ఇచ్చారు. ఇంతలో బాలయ్య స్థలానికి ఆదిలక్ష్మి రూ.10 వేలు చెల్లించేలా పెద్దల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆదిలక్ష్మి తన మామకు ఇవ్వాల్సిన నగదు ఇవ్వకుండానే నాగమ్మ ఈ నెల 16వ తేదీన ఇంటి నిర్మాణం ప్రారంభించింది. బాలయ్య తన స్థలంలో ఇల్లు ఎలా నిర్మిస్తారంటూ అడ్డుపడ్డాడు. ఇంతలో అక్కడకు వచ్చిన ఆదిలక్ష్మమ్మ చేతిలో ఉన్న ఇనుప రాడ్డుతో బాలయ్య తలపై బలంగా కొట్టింది. తలకు తీవ్రగాయమైన బాలయ్యను 108లో రాచర్ల పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.


చిన్న బాలయ్య మృతదేహం

అక్కడి నుంచి గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. పరీక్షించిన డాక్టర్లు ఎక్సరే తీయకుండానే బాలయ్యను ఇంటికి పంపించేశారు. ఇంటికెళ్లిన బాలయ్య గురువారం రాత్రి పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి కుమారుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. తనకు గాయమైందని క్షతగాత్రుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి కేసు నమోదు చేయలేదు. బాలయ్య మరణించాక హడావుడిగా ఆదిలక్ష్మమ్మపై హత్య కేసు నమోదు చేశారు. ఇద్దరి మధ్య జరుగుతున్న చిన్న వివాదాన్ని ఆదిలోనే పరిష్కరించి ఉంటే తమ తండ్రి మరణించి ఉండేవాడు కాదని మృతుని కుమారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడికి నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

రైలు కిందపడి మహిళ ఆత్మహత్య

సింగరాయకొండ :

గుర్తుతెలియని మహిళ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన స్థానిక రైల్వేస్టేషన్ రెండో నంబర్ ప్లాట్‌ఫాం సమీపంలోని రైలు పట్టాలపై శుక్రవారం ఉదయం వెలుగు చూసింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. గుర్తుతెలియని 32 ఏళ్ల మహిళ మరణించిన విధానం ఆధారంగా ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోందని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. మృతురాలు పసుపురంగు చీర ధరించి ఉంది. ఉదయం 10 గంటల సమయంలో విజయవాడ–గూడూరు ప్యాసింజర్ కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని సాయంత్రం 6 గంటల వరకు పక్కకు తీయకపోవడం గమనార్హం. జాప్యం కారణంగా మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో ప్లాట్‌ఫాంపై ఉండలేక పోయామని, అంతేగాక పట్టాలపై తల తెగి పడి ఉండటాన్ని చూసి భయమేసిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించారు.

మిద్దె సన్‌సైడ్ కూలి వ్యక్తి మృతి

తర్లుపాడు : మిద్దె సన్‌సైడ్ కూలడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని రోలుగుంపాడు ఎస్టీ కాలనీలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఎస్‌ఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కొండెబోయిన చిన్న వెంకటేశ్వర్లు (49) తన మిద్దెకు మరమ్మతులు చేయిస్తూ సన్‌సైడ్ కింద ఉన్నాడు. ఉన్నట్టుండి సన్‌సైడ్ కూలడంతో చిన్న వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.


వెంకటేశ్వర్లు మృతదేహం

కారు డ్రైవర్‌పై నలుగురు దాడి

చీరాల రూరల్ : కారు డ్రైవర్‌పై నలుగురు కలిసి ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచారు. ఈ సంఘటన స్థానిక దుగ్గిరాల గోపాల కృష్ణయ్య పార్కు సెంటర్లోని ఓ మద్యం దుకాణం వద్ద శుక్రవారం జరిగింది. క్షతగాత్రుడు ఔట్ పోస్టు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక చర్చి కాంపౌండ్‌కు చెందిన ఎం.రత్నకుమార్ డీజీకే పార్కు సెంటర్లోని ఓ మద్యం దుకాణం వద్ద మద్యం తాగుతున్నాడు. నలుగురు గుర్తుతెలియని వారు కూడా అదే దుకాణంలోకి వచ్చి మద్యం తాగుతున్నారు. నంద్యాలలో వైఎస్సార్ సీపీ గెలవదని మద్యం తాగుతున్న ఆ నలుగురూ చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న రత్నకుమార్ నంద్యాలలో వైఎస్సార్ సీపీ గెలుస్తుందని అన్నాడు. ఈ విషయమై రత్నకుమార్‌కు నలుగురికి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహం చెందిన నలుగురూ రత్నకుమార్‌పై ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచారు. క్షతగాత్రుడు చికిత్స కోసం స్థానిక ఏరియా వైద్యశాలలో చేరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనపై దాడి చేసిన వారి పేర్లు మాత్రం తెలియదని, వారిని చూస్తే గుర్తిస్తానని క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.


ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రత్నకుమార్

రెండు గృహాల్లో చోరీ


చోరీ జరిగింది ఈ బీరువాలోనే..

కొప్పరం (సంతమాగులూరు) :

పక్కపక్కనే ఉన్న రెండు ఇళ్లల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన మండలంలోని కొప్పరంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. వివరాలు.. గ్రామానికి చెందిన షేక్ మస్తాన్‌వలి, షేక్ హసన్‌ల ఇళ్లు పక్కపక్కనే ఉంటాయి. రోజూ మాదిరిగా ఆయా కుటుంబ సభ్యులు భోజనం అనంతరం ఇళ్లకు తాళాలు వేసుకుని బయట నిద్రపోయారు. దొంగలు ఇంటి వెనుక నుంచి తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లారు. షేక్ హసన్ ఇంట్లో రూ.9 వేల నగదు, రెండున్నర సవర్ల బంగారం, 6 తులాల వెండి, ఉంగరం, షేక్ మస్తాన్‌వలి ఇంట్లో రూ.10వేల నగదు, 3 గ్రాము ల ఉంగరం,వెండి, కడియాలు దొంగిలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాల కు వెళ్లి వివరాలు సేకరించారు. ఒంగోలు నుంచి క్లూస్‌టీం వచ్చి ఆధారాలు సేకరించింది. కేసు నమో దు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

పొట్ట కూటి కోసం వచ్చి శవమై..

- విద్యుదాఘాతంతో లారీ క్లీనర్ మృతి
- మృతుడిది గుంటూరు జిల్లా నాగార్జున సాగర్

పుల్లలచెరువు : పొట్ట కూటి కోసం వచ్చిన యువకుడు శవమయ్యాడు. ఈ సంఘటన మండల కేంద్రం పుల్లలచెరువులో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..పుల్లలచెరువులో ఓ వ్యక్తి ఇల్లు నిర్మించుకుంటున్నాడు. మాచర్ల నుంచి నాపరాళ్లు తెప్పించుకున్నాడు. వాటిని లోడ్ చేసి లారీ తిరిగి విద్యుత్ సబ్‌స్టేషన్ మీదగా మాచర్ల బయల్దేరింది. నిర్మాణంలో ఉన్న ఇంటికి సమీపంలో లారీకి డిష్ తీగలు అడ్డుగా వచ్చాయి. వాటిని తొలగించే ప్రయత్నంలో క్లీనర్ మల్లికార్జున్ (32) ఉన్నాడు. డిష్ తీగలు పక్కనే విద్యుత్ తీగలు ఉండటంతో అవి తగిలి విద్యుదాఘాతానికి గురై మల్లికార్జున్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్‌ఐ మాధవరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. క్లీనర్‌కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతడిది గుంటూరు జిల్లా నాగార్జున సాగర్. భార్య రెండేళ్ల క్రితం ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ మాధవరావు


సిమెంట్ బస్తాల వద్ద స్థానికులు

అక్రమంగా తరలిస్తున్న సిమెంట్ స్వాధీనం

కంభం(అర్ధవీడు): పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిన 60 బస్తాల సిమెంట్ అక్రమంగా తరలుతుండగా స్థానికులు అడ్డుకున్నారు. ఈ సంఘటన తురిమెళ్లలో శుక్రవారం జరిగింది. స్థాకుల కథనం ప్రకారం.. తురిమెళ్ల యూనిట్ వద్ద వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిన 60 బస్తాల సిమెంట్‌ను దుండగులు ఆటోలో తరలిస్తున్నారు. స్థానికులకు అనుమానం వచ్చి ఆటోను ఆపి సిమెంట్ బస్తాలు కిందకు దింపించారు. అప్పటికే అక్రమార్కులు 10 బస్తాల సిమెంట్‌ను మధారుపల్లె గ్రామానికి చెందిన వారికి విక్రయించారు. ఆటో డ్రైవర్‌ను సిమెంట్ ఎక్కడిదని స్థానికులు ప్రశ్నించగా వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిందని చెప్పాడు. గ్రామాల్లోని గృహ నిర్మాణదారులు, సీసీ రోడ్ల నిర్మాణానికి మార్కెట్ రేటు కంటే తక్కువ ధరకు సిమెంట్ బస్తాలను వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది అమ్ముకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న కంభం ఎస్‌ఐ వచ్చి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

బాదుడే బాధ్యత!


ఒంగోలుకు చెందిన హరి అనే వ్యక్తికి అత్యవసరంగా డబ్బు కావాల్సి వచ్చింది. అకౌంట్‌లో నగదు సరిపడినంత ఉంది కానీ చేతిలో మాత్రం చిల్లిగవ్వ లేదు. ఏటీఎంలో డబ్బు విత్‌డ్రా చేసేందుకు ఒంగోలు నగరంలోని వీఐపీ రోడ్డులో ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వెళ్లగా మూతపడి ఉంది. సరే అని చెప్పి రాజాపానగల్ రోడ్డు, కోర్టుసెంటర్, గాంధీ రోడ్డులోని పలు ఏటీఎం సెంటర్లకు వెళ్లాడు. నో క్యాష్, ఔట్ ఆఫ్ ఆర్డర్, సిగ్నల్ ప్రాబ్లమ్ అనే సమాధానాలు వచ్చాయి. చాలా సేపటి తర్వాత భాగ్యనగర్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంక్ ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేసుకున్నాడు. ఒంగోలు నగరంలోని ఏటీఎం సెంటర్లలో సేవల తీరు ఇలా ఉంది. ఇది ఒక్క హరి సమస్యే కాదు.. ఒంగోలు నగర ప్రజలు, వీరితోపాటు నిత్యం ఒంగోలు వస్తున్న వేలాది మంది జనానిది. - ఒంగోలు



వీఐపీ రోడ్డులో రోజులతరబడి మూతపడి ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం

- ఖాతాదారుల ముక్కుపిండి సర్వీస్ ట్యాక్స్ వసూలు చేస్తున్న బ్యాంకర్లు
- సక్రమంగా సేవలందించని ఏటీఎంలు
- నిత్యం మొరాయిస్తూ, మూతపడి ఉంటున్న పలు ఏటీఎంలు
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అపరిశుభ్రత


ఘోషా హాస్పిటల్ సమీపంలో కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎంలో పేరుకుపోయిన చెత్త, పనిచేయని ఏటీఎం


గాంధీ రోడ్డులో పనిచేయని కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం


మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంకు నో వర్కింగ్ బోర్డు



కోర్టు ఎదురుగా పనిచేయని ఆంధ్రా బ్యాంకు ఏటీఎం


మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంలో పేరుకుపోయిన చెత్త

సేవలపై శ్రద్ధ ఏదీ?

ఖాతాదారుల ముక్కుపిండి మరీ సేవా రుసుం వసూలు చేస్తున్న బ్యాంకర్లు.. అదే ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో పలు బ్యాంకుల ఏటీఎంలు రోజుల తరబడి మొరాయిస్తున్నా సదరు బ్యాంకు సిబ్బంది కనీసం పట్టించుకోవడం లేదు. ఏటీఎంలలో నగదు అయిపోయి రోజులు గడుస్తున్నా అందులో మళ్లీ నగదు పెట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. నగదు కోసం ఏటీఎంల చుట్టూ చక్కర్లు కొడుతున్న ఖాతాదారులు.. ఏటీఎంల పనితీరు చూసి అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


కోర్టు ఎదురుగా ఎస్‌బీఐ ఏటీఎం తీరు ఇదీ..

ఏటీఎంలో కార్డు పెడితే వాతే..

సేవింగ్స్ ఖాతాదారుల నుంచి పలు రకాల సేవల పేరుతో బ్యాంకర్లు నగదు వసూలు చేస్తున్నారు. మూడుసార్ల కంటే ఎక్కువగా ఏటీఎం కార్డు వినియోగిస్తే సర్వీసు చార్జీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందంటూ బ్యాంకర్లు పేర్కొంటున్నారు. అయితే సక్రమంగా సేవలు అందించకుండానే.. సేవలు వినియోగించుకుంటున్నట్లు కౌంట్ అవుతుండటంతో ఖాతాదారులు అదనపు భారాన్ని భరించాల్సి వస్తోంది. చివరకు క్యాష్ డిపాజిట్ మెషిన్లలో నగదు డిపాజిట్ చేసినా కూడా ఖాతాల నుంచి నగదు కట్ అవుతుండటం గమనార్హం. ఏటీఎంలు పనిచేయడం లేదని బ్యాంకులకు వెళ్తే.. సాంకేతికతను వినియోగించుకోండి అంటూ మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ గురించి వివరించడంపై విమర్శలొస్తున్నాయి.


బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం వద్ద ఔటాఫ్ ఆర్డర్ బోర్డు

ఒంగోలు నగరంలో ఏటీఎంల తీరు ఇదీ..

- వీఐపీ రోడ్డులోని సాయి రెసిడెన్సీ ఆవరణలో ఉన్న ఏటీఎం గత కొద్దిరోజులుగా మూతపడి ఉంది. ఈ ఏటీఎం నెలలో పట్టుమని పదిరోజులు కూడా సేవలందించడం లేదు.
- స్థానిక ఘోషా హాస్పిటల్ పక్కన ఉన్న కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం స్క్రీన్ దుమ్ముపట్టి అపరిశుభ్రంగా ఉంది. ఏటీఎం లోపల చెత్తాచెదారం భారీగా పేరుకుపోయి ఉంది.
- మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంలో ఒక మెషీన్ పనిచేయడం లేదంటూ గత కొద్దిరోజులుగా బోర్డు అతికించి ఉంచారు.
- జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో రెండు మెషిన్లు పని చేయడం మానేశాయి. ఒకటి సిగ్నల్ ప్రాబ్లం అని సూచిస్తుండగా, మరొక ఏటీఎం పూర్తిగా పనిచేయడం లేదు. దీనికి సమీపంలో ఉన్న ఆంధ్రా బ్యాంకు ఏటీఎం కూడా కొద్దిరోజులుగా సేవలు అందించని పరిస్థితి.
- బ్యాంక్ ఆఫ్ బరోడా కార్యాలయం ఆవరణలోని ఏటీఎంకు ఔట్ ఆఫ్ ఆర్డర్ బోర్డు తగిలించారు.
- గాంధీ రోడ్డులోని కార్పొరేషన్ బ్యాంకు ఆవరణలో ఏటీఎం కొద్ది రోజులుగా మొరాయిస్తోంది.


ఘోషా హాస్పిటల్ సమీపంలోని కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం స్క్రీన్ ఇలా..

కోటి భావాల ప్రతిబింబం ఛాయా చి
కుంటాయి. బ్లాక్ అండ్ వైట్ రోజుల
సెల్‌ఫోన్లే కెమెరాలుగా ఉపయోగపడ
స్వీకరించి తమదైన ప్రతిభ చాటుతున
తీసుకురావడంలో నాగులుప్పలపాడ
గ్రఫీ డే.. ఈ సందర్భంగా మూడున్న

నేనే

నేపథ్యం..

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండ
చెందిన కె.యుగంధర్ తన తండ్రి కేవీ రామిరెడ్డి
ఫొటోగ్రఫీలో మెళకువలు గ్రహించడంతోపాట
స్టూడియో ద్వారా ఎంతోమందిని ఫొటోగ్రా
తీర్చిదిద్దారు. రూడ్‌సెట్ సంస్థ ద్వారా ఫొట
తొలుత సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన యుగంధ
సంస్థకు ఫొటోగ్రఫీ ట్రైనర్‌గా సేవలందించడం
హైదరాబాద్‌లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ క
యుగంధర్ బీఎఫ్ఏ కోర్సు చేశారు.

అలల హోరు.. బతుకు పోరు





నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే

...త్రం. అందమైన దృశ్యాలతోపాటు సందర్భోచితంగా తీసిన ఫొటోలు అందరినీ ఇట్టే ఆకట్టు
...నుంచి ఆధునిక డిజిటల్ యుగం వరకు ఫొటోగ్రఫీ రంగం ఎంతగానో పురోగమించింది. నేడు
...కుతున్నాయి. అయినప్పటికీ ఫొటోగ్రఫీ ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదు. ఫొటోగ్రఫీనే వృత్తిగా
...న్న వారు ఎందరో ఉన్నారు. కనువిందు చేసే దృశ్యాలను కెమెరాలో బంధించి సమాజం దృష్టికి
...కు మండలం ఉప్పుగుండూరుకు చెందిన యుగంధర్‌ది అందెవేసిన చెయ్యి. నేడు వరల్డ్ ఫొటో
...న్నర దశాబ్దాలుగా ఫొటోగ్రాఫర్‌గా రాణిస్తున్న యుగంధర్‌పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

– ఒంగోలు కల్చరల్



యుగంధర్..

...ూరుకు
... నుంచి
...ు స్టార్
...ాఫర్లుగా
...ోగ్రఫీలో
...ధర్ అదే
... విశేషం.
...ాలేజీలో


తేయాకు తోటల అందాలు

వరించిన పురస్కారాలు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఛాయాచిత్ర పోటీల్లో 2001 నుంచి ఇప్పటి వరకు యుగంధర్ 9 పురస్కారాలు అందుకున్నారు. జీవ వైవిధ్యం అంశంపై నిర్వహించిన పోటీలో బహుమతి సాధించారు. చీరాల, కనిగిరి కెమెరా క్లబ్‌లు నిర్వహించిన పోటీలో బహుమతులు సొంతం చేసుకున్నారు. 2014లో కోల్‌కతా ఈపీఎంఏ సంస్థ నిర్వహించిన పోటీతోపాటు ఖమ్మంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో యుగంధర్ బహుమతులు గెలుపొంది తన ప్రతిభను చాటి చెప్పారు. ప్రస్తుతం ఎంఎఫ్‌ఏ కోర్సు అభ్యసిస్తున్న యుగంధర్ ఫొటోగ్రాఫర్‌గా, శిక్షకునిగా సేవలందించడంతోపాటు ఆచార్యునిగా తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తున్నారు. తను జన్మించిన జిల్లా ఖ్యాతిని ఫొటోగ్రఫీ రంగంలో మరింత ఇనుమడింపచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అరుదైన గౌరవం

పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు యుగంధర్‌ను వరించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా తొమ్మిదిసార్లు పురస్కారాలు అందుకోవడం యుగంధర్ ప్రతిభకు నిదర్శనం. గిరిజనుల జీవన శైలిని ప్రతిబింబించేలా యుగంధర్ 12 ఛాయా చిత్రాలను అమెరికాకు చెందిన అసోసియేట్ ఆఫ్ ఇమేజ్ కొలీగ్ సొసైటీకి పంపారు. ఆ చిత్రాలను మెచ్చిన సొసైటీ నిర్వాహకులు యుగంధర్‌కు అవార్డు ప్రకటించి తమ సంస్థలో జీవిత కాలపు సభ్యత్వంతో సత్కరించారు. అమెరికాకు చెందిన అసోసియేట్ ఆఫ్ ఇమేజ్ కొలీగ్ సొసైటీ(ఏఐసీఎస్, ఆర్టిస్ట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఫొటోగ్రఫిక్ సొసైటీ(ఏయూఎస్‌పీఏ) పురస్కారాలు కైవసం చేసుకున్నారు.



వర్క్‌షాపుల్లో సత్తా

దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వర్క్‌షాపుల్లో యుగంధర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఒడిశా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వర్క్‌షాపుల్లో యుగంధర్ తన చిత్రాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.



ప్రతిభకు ప్రోత్సాహం

ప్రముఖ చిత్రకారులు బండి రాజన్‌బాబు శిష్యరికంలో యుగంధర్ మరింతగా పరిణతి సాధించారు. చీరాల కెమెరా క్లబ్ కార్యదర్శి శంఖం సురేష్ ప్రోత్సాహంతో ఫొటోగ్రఫీ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు. జిల్లా ఫైన్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ సొసైటీ కార్యదర్శిగా యుగంధర్ వ్యవహరిస్తున్నారు. ఒంగోలులోని రూడ్‌సెట్ సంస్థ నిర్వహించే ఫొటోగ్రఫీ కోర్సుకు 2008 నుంచి 2013 వరకు శిక్షకునిగా వ్యవహరించారు. 2014 నుంచి రాజాం రూడ్‌సెట్ సంస్థకు తన సేవలందిస్తున్నారు. పలు పత్రికలకు ఫొటో జర్నలిస్ట్‌గా యుగంధర్ సేవలందించారు.



శ్రమ జీవన ప్రతిబింబం

లెన్స్.. సెన్స్




ఒళ్లంత.. తుళ్లింత..


రావి సీతారామయ్య


ఝుమ్మని తుమ్మెద

గ్రామాల్లో సామాజిక అంశాలను స్పృశిస్తూ ఫొటోలు తీయడంలో పేరు పొందారు ఫొటోగ్రాఫర్ రావి సీతారామయ్య. చినగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన సీతారామయ్య ఫొటోగ్రఫీలో జాతీయ స్థాయిలో అవార్డులు, ప్రసంసా పత్రాలు సాధించారు. ఇటీవల అంతర్జాతీయ ఫొటోగ్రఫీ సంఘంలో సభ్యునిగా ఎంపికై ప్రతిభ చాటారు. - చినగంజాం




వల నిండాలి.. పూట గడవాలి..

ఆదివారం తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకోండి

ఒంగోలు: ఆదివారం రోజు తరగతులు నిర్వహించిన కాలేజీ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా సంఘటనా కార్యదర్శి హనుమంతు ఆర్ఐవో పి.మనోహర్‌బాబును కలిసి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ఆర్ఐవోకు వినతిపత్రం సమర్పించిన అనంతరం హనుమంతు మాట్లాడుతూ నగరంలోని జూనియర్ కాలేజీలు వారంలో ఒక్క రోజు కూడా సెలవు ఇవ్వకుండా విద్యార్థులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలుగజేస్తున్నాయన్నారు. ఆదివారం సెలవు దినం 8 సంవత్సరాలపాటు నారాయణ మేఘాజి లోకండే అనే నాయకుడు బ్రిటీష్‌కాలంలో చేసిన పోరాటం వల్ల లభించిందన్నారు. అధికారులు స్పందించి తక్షణమే ఆదివారం కూడా కాలేజీలు నిర్వహించే కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ ఆర్ఐఓకు వినతిపత్రం అందించినట్లు హనుమంతు పేర్కొన్నారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ కార్యకర్తలు వినయ్, ప్రభుకుమార్, సంతోష్, మణికంఠ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

10th/ ఇంటర్ వన్ సిట్టింగ్

■డైరెక్ట్ 10th, ఇంటర్ వన్‌సిట్టింగ్ B.A, B.com, BBM అడ్మిషన్లు జరుగుచున్నవి. వివరాలకు సంప్ర॥: విజయభారతి కోచింగ్ సెంటర్, అంజయ్యరోడ్, ఒంగోలు ✆ 99497 89361 [O-595415]

HOME TUTIONS

■Home Tutions available JEE - Main / Neet by Experienced Faculty For Inter Ist & IInd yr - Phy, Maths, Chem,✆ 81858 52681, 81796 82039 [O-595267]

DISTANCE EDUCATION

■డైరెక్ట్ డిగ్రీ అర్హత:10thక్లాస్ B.A., B.Com., BBM., కోర్సులు, రాయలసీమ యూనివర్సిటీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్, C/o శ్రీ నాగార్జున డిగ్రీ కాలేజీ, ఒంగోలు. ✆ 72878 75949 [OA-177]

Real Estate

PLOT FOR SALE

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/ వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-597394]

BUILDING FOR SALE

■ఒంగోలు M.M. డొంక మర్రిచెట్టు దగ్గర అక్షర టవర్స్ అపార్ట్‌మెంట్ ప్రక్కన, కార్ పార్కింగ్, 100% వాస్తు (G+1) ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మబడును. రెడీటూ ఆక్యూపై. S.S.S. హోమ్స్ ఒంగోలు ✆ 97039 98899, 82470 36376 [O-595271]

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం – కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]

Services

BUSINESS OFFER

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిూపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6184]

ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయ దొర, ట్రంక్‌రోడ్డు, ఒంగోలు ✆ 97048 34306 [B-0049]

AYURVEDIC

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆ యుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 8885808066. [H-693384]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Wanted

■ప్రముఖ E/M స్కూల్ నందు పనిచేయుటకు ప్రైమరీ టీచర్లు, హైస్కూల్ నందు PS, N.S, కంప్యూటర్ తెలుగు టీచర్లు, డ్రైవర్లు, ఆయాలు, వాచ్‌మెన్లు కావలెను. ✆ 77807 79680 [O-595270]

■సరికొత్త జీవితానికి సదావకాశం పార్ట్ / ఫుల్ టైమ్ వ్యాపారస్తులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, గృహిణులకు అద్భుత అవకాశం. సంప్ర॥. New Life ✆ 70754 01224, 83747 72500 [O-595441]

■హరిస్క్రీన్స్: స్క్రీన్ ప్రింటింగ్ నేర్పబడును. మరియు నేర్చుకున్న వారికి జీతం యివ్వబడును. ఆసక్తి గల యువతి యువకులు. సంప్ర॥ ✆ 98494 21032, 94918 52432, ఒంగోలు. [O-595440]

■నిరుద్యోగ యువతి యువకులకు బ్యాంకింగ్ & ఫైనాన్స్ నందు ట్రైనింగ్ ఇచ్చి, ఉపాధి కల్పించబడును. Q:డిగ్రీ,A:21to28.సంప్ర॥రాజు కాంప్లెక్స్ నెం.16 దిబ్బలరోడ్, ఒంగోలు.✆ 79810 74969 [O-595439]

■క్రిష్ రాయల్ గ్రాండ్ హోటల్ ఒంగోలు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ వెజ్ & నాన్ వెజ్ వంట మాస్టర్స్ కావలెను. సంప్ర॥ ✆ 86396 10304, 91820 32963, 88971 75381 [O-595432]

■ప్రముఖ Storeking సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఆఫీసర్స్ (M/F) కావలెను. Q:డిగ్రీ–PG. స॥ ✆ 90304 34382, 81218 30082, ఒంగోలు. [O-595265]

■ప్రముఖ VR న్యూస్ ఛానల్ నందు పనిచేయుటకు అనుభవంగల స్క్రిఫ్ట్‌రైటర్స్, కెమెరా మెన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్(తెలుగు టైపింగ్ తప్పనిసరి) కావలెను. ✆ 98850 94367 [O-595260]

■ప్రముఖ SJK సంస్థలో పనిచేయుటకు అర్జంట్‌గా కావలెను. సె॥గార్డ్స్, బి.టెక్/ డిప్లమో I.T.I., 10thtoPG అర్హత గల వారికి జాబ్స్ కలవు. ✆ 7287017349, ఒంగోలు. [O-595262]

■ సిస్టమ్స్ గ్రూప్ కం॥ నందు పనిచేయుటకు 37మంది కావలెను. వ: (18–30), అ: (10th - P.G.) సంపా: 9000 – 20,000/–. Cont: రజని. 90323 23256, 73962 73787 [V- 353]

■OMS కంపెనీలో పనిచేయుటకు 9th, 10th, ఇంటర్ చదివిన యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఫీజులు లేవు. ఉచిత వసతి. ✆ 70138 15169 [G-945]

■ DLSP (R) కంపెనీకి అద్దంకి, పొదిలి, మార్కాపురం, దర్శి, వినుకొండ, కనిగిరి మండలాల్లో Job చేయుటకు 7,10,డిగ్రీ, ITI, 18–24 సం॥ యువకులు కావలెను. నోఫీజు, వసతి ✆ 9177109449. [T-863177]

■NMR రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597422]

■మా కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేయుటకు స్త్రీ/పు॥ కావలెను. అః10th–డిగ్రీ, వః 26సం॥ లోపు, ట్రె–లో ఆకర్షణీయమైన జీతంతో పర్మినెంట్ జాబ్, వసతి కలదు. సంప్రః 96521 00679, 88860 46076 [G-597420]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్రః94907 89174, 91332 95777 [G-597421]

■ కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■7th to డిగ్రిపాస్/ఫెయిల్ అయిన 18 మంది స్త్రీ/పురుషులకు మా కంపెనీలో ఉద్యోగాలు కలవు. జీతం 9000/– బోనస్ 3500/– + ఫ్రీరూమ్. 29 సం॥లోపు వారు సం॥ సింధు ప్రమోషన్స్ జిల్లా కోర్టు ఎదురుగా ఒంగోలు. 90006 86861 [R-840479]

■గుంటూరులోని ప్రముఖ కాలేజి నందు పనిచేయుటకు Male Asst Hostel incharges కావలెను. Salary మరియు Food And Accomidation కల్పించబడును. Temparares గా 6 Months work చేయుటకు interest ఉన్నవాళ్ళు కూడా సంప్రదించగలరు. Cell: 9494915576. Call Between: 9AM to 6PM [G-863]

■గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు శుభవార్త. మా కంపెనీ నందు పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అః 10thఆపైన, వః18 నుండి. సంప్ర॥ 95811 27014, 75697 12197 [G-611918]

■ హైదరాబాద్‌లో 5*హోటల్స్‌లో సర్వీస్‌బాయ్స్, హెల్పర్స్ కావలెను.జీ॥12–13900/– రూం+ భోజనం సౌకర్యం: సాత్విక(ఎ)ప్రైజెస్ రెజిమెంటల్ బజార్,Sec. Ph: 9030276056, 9010365443 [H-693395]

■ Hyd 5 స్టార్ హోటల్‌లో హెల్పర్స్, సర్వీస్ బాయ్స్ కావలెను. మంచి జీతం. A:18-25, రూం+మీల్స్, బస్‌పాస్ ఫ్రీ సంప్ర: 6–1–585/B/1/12, మారుతీనగర్,ఖైరతాబాద్–Hyd.9581678034, 8639879970. [H-693818]

■Wanted Teachers to 1st to 7th Classes Hindi, P.E.T & Kerala Teachners for E/M. Sri Ram School, Sri Nagar, 2nd Line, Ongole. ✆ 98491 07773, 282205. [O-595269]

■Wanted Telecallers, & Reg. Managers for a Reputated Skill Training Comp. Q: B.Tech / MBA / MCA Pref Exp. in Skill Trainings. Cont. ✆ 92900 30333 [O-595433]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

బాలలు భిక్షాటన చేస్తే సమాచారమివ్వాలి



'సాక్షి'లో ప్రచురితమైన కథనం

ఒంగోలు టౌన్: జిల్లాలో ఎక్కడైనా బాలలు భిక్షాటన చేస్తుంటే వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గ ఒక ప్రకటనలో కోరారు. 'సాక్షి' దినపత్రిక టాబ్లాయిడ్‌లో శుక్రవారం ప్రచురితమైన 'దేవుడే ఇచ్చాడు.. వీధి ఒకటి' కథనానికి ఆమె స్పందించారు. బాలల న్యాయ చట్టం – 2015 అనుసరించి జిల్లాలో భిక్షాటన చేస్తున్న బాలలు, బాలల ద్వారా భిక్షాటన చేయిస్తున్న వారిని రెస్క్యూ చేసి తగిన పునరావాసం కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలల న్యాయ చట్టంలో బాలల సంక్షేమ మండలి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, చైల్డ్‌లైన్–1098 బాధ్యత వహిస్తున్నాయన్నారు. బాలలు, వారితో భిక్షాటన చేయిస్తున్న వారికి పునరావాసం కల్పించేందుకు, భిక్షాటనను నిర్మూలించేందుకు ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. బాలలు లేదా వారితో భిక్షాటన చేయిస్తున్నట్లు ఎక్కడైనా జరుగుతుంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 లేదా 94933 04884 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. బాలల భవిష్యత్‌లో బాటలు వేసేందుకు తమవంతు బాధ్యత తీసుకొని ముందుకు సాగుతున్నట్లు లక్ష్మీదుర్గ వివరించారు.

ఉత్తమ ఎన్‌సీసీ యూనిట్‌గా 'సీఈసీ' గుర్తింపు


ఉత్తమ యూనిట్ అవార్డుతో క్యాడెట్లు, సీఈసీ సెక్రటరీ అశోక్‌కుమార్

చీరాలటౌన్:

చీరాల ఇంజినీరింగ్ కళాశాల్లోని ఎన్‌సీసీ యూనిట్‌కు కాకినాడ జేఎన్‌టీయూ యూనివర్సిటీ ఉత్తమ ఎన్‌సీసీ యూనిట్ గుర్తింపు ఇవ్వడం హర్షణీయమని కళాశాలల సెక్రటరీ తేళ్ల అశోక్‌కుమార్ అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జేఎన్‌టీయూ యూనివర్సిటీ ప్రకటించిన ఉత్తమ ఎన్‌సీసీ యూనిట్ విభాగంలో జిల్లాలోని చీరాల ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌సీసీ యూనిట్‌కు ఉత్తమ యూనిట్‌ను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వీఎస్ఎస్ కుమార్ ప్రకటించారని అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందించి మాట్లాడుతూ 2010 నుంచి చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం నిర్వహించడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వల్లనే అవార్డు లభించిందన్నారు. ఉత్తమ యూనిట్ అవార్డు సాధించేందుకు కృషి చేసిన క్యాడెట్లుతో పాటుగా ఎన్‌సీసీ అధికారి డి.శ్రీధర్‌కుమార్‌ను సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్డీ కమాలుద్దిన్, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అఖిలపక్ష రైతు సమావేశం

ఒంగోలు టూటౌన్: సుబాబుల్, జామాయిల్ రైతు సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ అమలు కోసం శనివారం స్థానిక సీపీఐ మల్లయ్య లింగం భవనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షుడు చుండూరి రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి రైతు సంఘ నాయకులు, సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎస్ఎస్ఏ పీఓగా ఎం.వెంకటేశ్వర్లు?

ఒంగోలు: సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా ఎం వెంకటేశ్వర్లు నియామకం దాదాపు ఖరారైంది. ఈ నియామకానికి సంబంధించి ఒకటి రెండు రోజుల్లో ఉత్తర్వులు విడుదలకానున్నాయి. ప్రస్తుతం ఎం.వెంకటేశ్వర్లు ఒంగోలు మండల ప్రజాపరిషత్ అధికారిగా, జిల్లా పరిషత్ అకౌంట్స్ ఆఫీసర్‌గానూ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనను సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించనున్నట్లు సమాచారం.

పండ్ల తోటలకు అదును ఇదే..!

ఒంగోలు టూటౌన్:

పండ్ల తోటలలు సాగు చేయాలనే ఆలోచన చాలామంది రైతుల్లో ఉంటుంది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో చాలా మంది రైతులు పండ్ల తోటల సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. సేద్య పద్ధతుల గురించి తెలియక ఎంతోమంది రైతులు వెనకడుగు వేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు పండ్ల తోటల పెంపకానికి అనువుగా ఉన్నాయి. సరైన యాజమాన్య పద్ధతులు, సూచనలు పాటిస్తే జిల్లాలోని వివిధ రకాల భూముల్లో పండ్ల తోటల పెంపకం ద్వారా సత్ఫలితాలు పొందవచ్చునని ఉద్యాన సహాయ సంచాలకుడు యం.హరిప్రసాద్ సూచించారు. జిల్లాలో ఏయే భూముల్లో ఎటువంటి పండ్ల తోటలు సాగు చేయాలో.. వాటిలో మెళకువలు, యాజమాన్య పద్ధతుల గురించి ఆయన వివరించారు.

మెట్ట పొలాలకు అనువైన పండ్ల తోటలు:

మెట్ట భూముల్లో పండ్ల తోటలను వేసి బీడు భూములు, క్షార భూములు, కొండ ప్రాంతాలను సాగులోకి తీసుకురావచ్చు. రేగు, సీతాఫలం, ఉసిరి, మామిడి, సపోట, బత్తాయి, దానిమ్మ, నిమ్మ వంటి తోటలను సాగు చేస్తే అధిక ఫలసాయాన్ని ఇస్తాయి. పైగా ఈ తోటల్లో మూడేళ్ల వరకు అంతర పంటలను సాగు చేసి ఆదాయాన్ని పొందవచ్చు. వాటిలో కొన్ని పంటల సాగు, యాజమాన్యం గురించి తెలుసుకుందాం.

అరటి:



అరటి మన జిల్లాలో పలు ప్రాంతాల్లో వాణిజ్య పంటగా సాగవుతోంది. నీరు ఇంకే సారవంతమైన నేలలు చాలా అనుకూలం. ఉదజన సూచిక 5:5 నుంచి 7:5 మధ్యన ఉన్న భూములు అనుకూలం.

నిమ్మ, నారింజ:

నీరు బాగా ఇంకే 1–2 మీటర్ల లోతు ఉండే ఎర్ర రేగడి నేలలు నిమ్మ, నారింజ తోటలకు శ్రేష్ఠం. భూమిలో ఉదజని సూచిక (పీహెచ్) 6.5 నుంచి 7.5 వరకు ఉండాలి. సున్నం శాతం 5 శాతం కన్న తక్కువగా ఉండాలి. 6:3, 6:3 మీటర్ల దూరంలో 2, 2, 2 అడుగుల కొలతలో గుంతలు తీసి వెలికి తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్ పాస్ఫేట్‌లో కిలో వేపపిండి, 50 గ్రాములు పాలిడాల్ పొడి మందు కలిపి నింపాలి.

నాటే సమయం:

వర్షాలు తక్కువగా ఉండే ప్రాంతాల్లో జూలై నుంచి డిసెంబర్ వరకు, అత్యధిక వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు ఈ మొక్కలను నాటుకోవచ్చు. డ్రిప్ సదుపాయం ఉంటే ఫిబ్రవరి వరకు మొక్కలను వేసుకోవచ్చు. మొక్కలను 30–30 అడుగుల మధ్య దూరం ఉండేటట్లు నాటితే ఎకరానికి 48 మొక్కలు పడతాయి. గుంత మధ్య భాగంలో తగినంత మట్టిని తీసి మొక్కను వేర్లు కదలకుండా నాటాలి. మొక్కలు నాటిన తరువాత జాగ్రత్తలు తీసుకోవాలి. నాటిన అంటు మొక్కలను వారం పదిరోజుల వరకు రోజు మార్చి అవసరాన్ని బట్టి నీరందించాలి. తరువాత రెండు నెలల వరకు కొంతకాలం మూడు రోజులకు ఒక సారి, ఆ తరువాత 4–5 రోజులకు ఒకసారి నీరందించాలి. డ్రిప్ ద్వారా నీరందించేటప్పుడు భూమిలో తగినంతగా తేమ ఉండేంత మాత్రమే ఇవ్వాలి. ఎక్కువ నీరు పెడితే వేరుకుళ్లి మొక్క చనిపోతుంది. అంటు కలయిక తడవకుండా నీరివ్వాలి. వేసవిలో మొక్కల పాదిలో పొట్టు లేదా ఆకు పరిస్తే నేల ఉష్ణోగ్రత తగ్గి తేమ ఎక్కువ కాలం నిలువ ఉండి కలుపు రాకుండా ఉంటుంది. ఆకు కుళ్లినప్పుడు సేంద్రియ ఎరువుగా కూడా పని చేస్తుంది.

మామిడి:



మామిడి తోటలకు ఉదజని సూచిక 6 నుంచి 7 మధ్య ఉండి మురుగు నీటి వసతి ఉన్న లోతైన నేలలు అనుకూలం. బలమైన నల్లరేగడి నేలలు, సున్నం అధికంగా ఉండే నేలలు ఈ పంటకు అనుకూలించవు. మన జిల్లాలో మామిడి సాగుకు అనువైన వాతావరణం ఉంది. మొక్కల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. అంటు జాయింట్ బలంగా ఉండాలి. తెగుళ్ల చీడలు ఆశించి ఉండరాదు. మొక్కలు ఆరోగ్యంగా ఉండాలి. నిమ్మ, బత్తాయి జాతి మొక్కల్లో ఆకుల మీద వైరస్ లక్షణాలు లేకుండా ఉండి సంవత్సరం వయస్సున్న మొక్కలను ఎంచుకోవాలి.

బొప్పాయి:

జిల్లాలోని అన్ని రకాల నేలల్లో ఈ పంటను సాగు చేయవచ్చు. కానీ మురుగు నీరు పోయే వసతి ఉండాలి. కొయంబత్తూరు రకాలు, కూర్గ్ హనీడ్యూ, సోలో, రెడ్‌లేడి వంటి రకాలు వేసుకోవచ్చు. ఎరువులను మొక్క ఒక్కంటికి రెండు నెలలకొకసారి 40 గ్రాముల నత్రజని, 40 గ్రాముల భాస్వరం, 40 గ్రాముల పొటాష్ ఇచ్చే ఎరువులను వేయాలి. మొదటి ఆరునెలలు కూరగాయలను అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.

జామ:

జామను మన జిల్లాలో పలు ప్రాంతాల్లో సాగు చేస్తున్నారు. ఈ పంటకు మన జిల్లాలోని భూములు అనుకూలం. ఎక్కువగా మద్దిపాడు మండలంలో సాగు చేస్తుంటారు. ఇంకా తీరప్రాంత మండలాల్లో సాగు చేసేందుకు అనుకూలం. గట్టి బంక నేలలు అనుకూలం కావు. లోతైన నీరు బాగా ఇంకే ఒండ్రు నేలలు చాలా అనుకూలం.

నాటే విధానం :

భూమిని బాగా దున్ని చతురస్ర పద్ధతిలో గుంతలు తవ్వాలి. గుంతలో పశువుల ఎరువుపై మట్టి సమపాళ్లల్లో కలిపి గుంతకు 10 గ్రాముల ఫ్యూరిడాన్ గుళికల మందును కలిపి నింపాలి. అధిక సాంద్రతలో ఎకరాకు 111 నుంచి 160 వరకు మొక్కలు నాటి సరైన రీతిలో కత్తిరింపులు చేపడితే దిగుబడి బాగా వస్తుంది.

నాటే విధానం:

కర్పూర చక్కెర కేళి, చక్కెర కేళి, బొంత రకాలను 2 ఇంట్ 2 మీటర్ల దూరంలో నాటాలి. గ్రాండ్‌నైనా, రాబస్టా రకాన్ని 1.8 ఇంటు 1.8 మీటర్ల దూరంలో నాటాలి. లేదా 1.8 ఇంటు 1.5 మీటర్ల దూరంలో త్రికోణ పద్ధతిలో ఎకరానికి 1140 పిలకలు నాటవచ్చు. భూమిని బాగా దున్ని తుంగ, గరిక కలుపు మొక్కలను తీసివేయాలి. 1.5 ఘనపు అడుగుల గుంతలు తీసి 5 కిలోల కంపోస్టు, 250 గ్రాముల సూపర్ పాస్ఫేట్, 20 గ్రాముల తిమోట్ వేసి పిలకలు నాటాలి. పిలకలను 0.01 శాతం మువాక్రాన్, 0.3 డైతేన్ ఎం–45 ద్రావణంలో 250 గ్రాముల వేపపిండి వేయడం మంచిది.

ఎన్ఎంయూ జెండా పండుగ



జెండా పండుగలో పాల్గొన్న ఆర్టీసీ ఎన్ఎంయూ నాయకులు

ఒంగోలు:

ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రారంభమై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో నేషనల్ మజ్దూర్ యూనియన్ జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. ముందుగా యూనియన్ వ్యవస్థాపకుడు రామమోహన్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యూనియన్ రీజనల్ చైర్మన్ వైఎస్ ప్రసాద్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో వామపక్షాలదే రాజ్యమైనప్పటికీ కార్మికుల హక్కులకు భంగం కలుగుతున్న తరుణంలో ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా ఒక స్వతంత్ర యూనియన్‌గా ఎన్ఎంయూను స్థాపించిన రామమోహన్‌రావు చిరకాలం ఆర్టీసీలో కార్మికులకు గుర్తుంటారన్నారు. నైట్ అవుట్ , డే అవుట్ అలవెన్స్‌లు, స్టాఫ్ రిటైర్‌మెంట్ బెనిఫిట్ స్కీము ప్రయోజనాలు, చివరకు డీఏ విధానాన్ని కూడా కార్మికులకు క్రమం తప్పకుండా అమలవుతున్నాయంటే అది ఎన్ఎంయూ చలవే అన్నారు. రీజనల్ కార్యదర్శి ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ ఆర్టీసీలో కనీసం కరపత్రం సైతం వేసేందుకు కార్మిక సంఘాలు భయపడుతుండే తరుణంలో కాగడా చేతబట్టి కార్మిక శక్తి ఏపాటిదో, కార్మికుల హక్కులకు అండగా నిలవడం అంటే ఏమిటో ఎన్ఎంయూ చవిచూపించిందన్నారు. ఒంగోలు డిపో చైర్మన్ బొబ్బా శివాజి మాట్లాడుతూ ఈసారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో కూడా ఎన్ఎంయూనే విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి శ్రీనివాసరావు, రీజనల్ నాయకులు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను స్వాహా చేస్తున్నారు



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న తిమ్మాపురం వాసులు

- ఇతర జిల్లాలకు చెందినవారు ఆక్రమించుకుంటున్నారు
- అర్హులైన తమకు ఇవ్వాలంటూ కలెక్టరేట్ వద్ద తిమ్మాపురం గ్రామస్తుల ధర్నా

ఒంగోలు టౌన్: దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రభుత్వ భూమిని అధికారపార్టీ నేతలు స్వాహా చేయడాన్ని నిరసిస్తూ ఆ గ్రామ భూ రక్షణ కమిటీ, సీపీఐ మండల శాఖ సంయుక్తంగా శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భూరక్షణ కమిటీ నాయకుడు, సీపీఐ జిల్లా నాయకుడు పూర్ణకంటి తిరుపతయ్య మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం మైనార్టీలు నివసిస్తున్నారన్నారు. భూములు లేకపోవడంతో కూలీ నాలీ చేసుకొని జీవిస్తున్నారన్నారు. గ్రామంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు ఇవ్వాలంటూ అనేకమార్లు అక్కడి రెవెన్యూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములపై అధికారపార్టీ నేతల కన్ను పడిందని, గుంటూరు, కర్నూలు, కడపకు చెందిన అధికారపార్టీ నేతలు వాటిని ఆక్రమించుకున్నారన్నారు. అదే సమయంలో అరకొరగా సాగు చేసుకుంటున్న భూములను కూడా వారు బలవంతంగా లాక్కుంటున్నారని విమర్శించారు. అధికార పార్టీ ఆగడాలకు రెవెన్యూ అధికారులు అండగా ఉండటంతో గ్రామంలోని పేదలకు న్యాయం జరగడం లేదన్నారు. అసైన్‌మెంట్ భూముల్లోని చెట్లను జేసీబీలు తీసుకువచ్చి ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ అసైన్‌మెంట్ భూములు పంపిణీ చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న దోర్నాల మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో భూరక్షణ కమిటీ నాయకులు దానమయ్య, దానియేలు, పెద్ద దానియేలు, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. సీపీఐ నాయకులు కేవీవీ ప్రసాద్, పీవీఆర్ చౌదరి, వి.హనుమారెడ్డి, కరవది సుబ్బారావు, డీ శ్రీనివాస్, తన్నీరు సింగరకొండ తదితరులు ధర్నాను సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

నర్సరీ మేళాకు వంద మంది రైతులు హాజరు

ఒంగోలు టూటౌన్: విజయవాడలోని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ఉద్యాన నర్సరీ మేళాకు జిల్లా నుంచి 100 మంది పండ్ల తోటల రైతులను పంపించినట్లు ఉద్యాన శాఖ ఏడీ యం.హరిప్రసాద్ తెలిపారు. ఈ నర్సరీ మేళాలో నర్సరీలు అలంకరణ మొక్కలు, పూల మొక్కలు, కూరగాయల నర్సరీలు, పూల కుం డీలు వంటివి ప్రదర్శిస్తారన్నారు. వీటితో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులు, సేంద్రియ వ్యవసాయంపై వర్క్‌షాపు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తరువాత విజయవాడ నగరంలో జరిగే మొట్టమొదటి నర్సరీ మేళా ఇదేనన్నారు.

21 నుంచి ఆర్ఎంఎస్ఏ నిధులపై సమీక్ష

ఒంగోలు: విద్యాశాఖ డివిజన్ల వారీగా ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు స్థానిక సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ పథకం కింద మంజూరయ్యే నిధులకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.విజయ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎంఎస్ఏ పథకం కింద నిధులు పొందుతున్న అన్ని యాజమాన్యాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏపీ మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా సమావేశాలకు హాజరుకావాలన్నారు. ఈనెల 21న ఒంగోలు డివిజన్, 22న మార్కాపురం, 23న పర్చూరు, 24న కందుకూరు డివిజన్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లు వారికి కేటాయించిన రోజు ఉదయం 10 గంటలకే స్థానిక సర్వశిక్షా అభియాన్ సమావేశ మందిరంలో హాజరుకావాలన్నారు. సమావేశానికి వచ్చేవారు తమ వెంట తప్పనిసరిగా ఆర్ఎంఎస్ఏ నిధులకు సంబంధించి క్యాష్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్, ఆడిట్ రిపోర్టులు తీసుకురావాలని డీఈవో ఆదేశించారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ఒంగోలు కల్చరల్: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం 145వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక బండ్లమిట్ట ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె. సాయిశ్రీధర్, ఉపాధ్యాయిని ఎస్.తులసి, గాయత్రి సంస్థ నిర్వాహకులు మైనంపాటి సాయి పాల్గొన్నారు. సూపర్ బజార్ చైర్మన్ తాతా ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

సుదర్శన క్రియ శిక్షణ ప్రారంభం

ఒంగోలు కల్చరల్: ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ గురూజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో దేశవ్యాప్తంగా ఒకేసారి లక్ష మందికి ఆనందోత్సవం పేరిట సుదర్శన క్రియను నేర్పే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని సంస్థ స్థానిక శాఖ నిర్వాహకురాలు క్రాంతి శుక్రవారం తెలిపారు. స్థానిక పోలేరమ్మ గుడి వద్ద ఉన్న గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్‌లో ఆనందోత్సవం పేరిట ఏర్పాటైన సుదర్శన క్రియ శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ వరకు సాయంత్రం 5.30నుంచి 8.30గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు.

21న గో పూజ

ఒంగోలు కల్చరల్: స్థానిక బాపూజీ గోసంరక్షణ సంఘంలో ఈ నెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు వృషభ సహిత గో పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జ్ఞానసింధు సంస్థ ప్రతినిధులు శుక్రవారం వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు


సంతపేట సాయి మందిరంలో నాగలక్ష్మి అమ్మవారికి పూలాభిషేకం


ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో..


ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో అలంకరణలో అమ్మవారు

ఒంగోలు కల్చరల్:

శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీగిరి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమంలో 150 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. వేద పండితులు భానుప్రకాష్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఆలూరు వెంకట రమణారావు, ఆలూరు జ్వాలా రామారావు, ఆలూరు రామకృష్ణారావు, సీవీ రామకృష్ణారావు, ఆలయ అర్చకులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. కొప్పోలు చెన్నకేశవస్వామి ఆలయంలో, స్థానిక ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, అర్చకులు పర్యవేక్షించారు.


శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో..


ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు

'ధర్మం' మరచిన ప్రచార మండళ్లు

ఏటా శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాలను పెద్ద ఎత్తున నిర్వహించే ధార్మిక సంస్థలు ఈ సారి అందుకు ముఖం చాటేయడాన్ని పలువురు భక్తులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, జిల్లా ధార్మిక ప్రచార మండలి, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ వంటి ధార్మిక సంస్థలతోపాటు హైందవ సంస్కృతికి పట్టం కట్టాల్సిన ఆలయాల నిర్వాహకులు సైతం వరలక్ష్మీ వ్రతాలు జరిపేందుకు అంతగా ఆసక్తి చూపకపోవడం విచారకరమని భక్తులు అంటున్నారు. దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు కేవలం కొన్ని ఆలయాల్లో మాత్రమే వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి.

క్విస్ ఫార్మసీలో ప్రాంగణ ఎంపికలు

తుది దశకు 19 మంది ఎంపిక

ఒంగోలు: స్థానిక క్విస్ ఫార్మసీ కాలేజీలో శుక్రవారం ఎక్సెల్ నాలెడ్జి సొల్యూషన్స్ సంస్థ ప్రాంగణ ఎంపికలను నిర్వహించింది. ఈ ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా ఫార్మసీ కాలేజీల్లోని 103 మంది బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారికి కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు వెంకటేష్, అనీల్‌లు కంపెనీ రాత పరీక్ష, బృంద చర్చ నిర్వహించారు. వాటిలో 19 మందిని తుది ఎంపికకు అర్హత సాధించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా క్విస్ విద్యా సంస్థల అధినేత నిడమానూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రూపు ఏదైనా సమాజంలో టాలెంట్ ఉన్న వారికి అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. తుది ఎంపికకు అర్హత సాధించిన విద్యార్థులను కాలేజీ కరస్పాండెంట్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అభినందించారు. కంపెనీ ప్రతినిధి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తుది దశకు ఎంపికైన వారు ఆ ప్రక్రియలో అర్హత సాదిస్తే వారికి రూ.1.44 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం లభిస్తుందన్నారు. వారు జూనియర్ రీసెర్చ్ అనలిస్ట్‌గా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.దక్షిణామూర్తి పాల్గొన్నారు.


ఎంపికకు హాజరైన విద్యార్థులు

సాక్షి సినిమా

ఒంగోలు సినిమాలు

థియేటర్	చిత్రం
గోరంట్ల మల్టీప్లెక్స్	నేనే రాజు... నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, గౌతమ్‌నంద, ఎనబెల్, ఆనందోబ్రహ్మ
సాయిసరోజ్‌మయూరి	లై
తులసీరామ్	జయ జానకి నాయక
సత్యం	ఫిదా
రత్నమహల్	ఆనందోబ్రహ్మ
జయరాం	నిన్ను కోరి
గోపి	జయ జానకి నాయక

నేడు ఎంసీఏలో రక్తదాన శిబిరం

ఒంగోలు సబర్బన్: మీడియా కెమెరామెన్ అసోసియేషన్ (ఎంసీఏ)లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంసీఏ అధ్యక్షుడు ఇఫ్తేకర్‌బాషా తెలిపారు. ఏపీయుడబ్ల్యూజే 60 ఏళ్ల పూర్తయిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ బి.సత్య ఏసుబాబు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు హాజరవుతున్నట్లు వివరించారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం మొదలవుతుందని పేర్కొన్నారు.

పోలీస్ కుటుంబానికి చెక్కు అందజేత

ఒంగోలు క్రైం: రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఎస్పీ బి.సత్య ఏసుబాబు శుక్రవారం చెక్కు అందించారు. స్థానిక ఎస్పీ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో మృతి చెందిన కానిస్టేబుల్ ఉసురుపాటి రాములు(పీసీ–1632)భార్య సునీతకు రూ.5.15 లక్షల చెక్కును అందించారు. రాములు వెలగపూడి ప్రత్యేక విధులకు వెళ్లి తిరిగి వస్తుండగా అద్దంకి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అందులో భాగంగా జీఐఎస్ అండ్ ఎఫ్‌బీ గ్రూప్ ఇన్సూరెన్స్, ఫ్యామిలీ బెనిఫిట్స్ కింద ఈ మొత్తాన్ని అందజేశారు. అదేవిధంగా పింఛన్, ఇతర బెనిఫిట్స్‌ను త్వరగా వచ్చేలా చేయాలని జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బందిని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు నర్రా వెంకటరెడ్డి, డీపీఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.


సునీతకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ సత్య ఏసుబాబు, నర్రా వెంకటరెడ్డి

కరాటే విజేతలకు అభినందన

కొత్తపట్నం :

ఈ నెల 12, 13 తేదీల్లో తమిళనాడు రాష్ట్రంలో జయలలిత ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా మావతె–క–షిటోర్యి నేషనల్ కరాటే చాంపియన్ షిప్–2017 జరిగిన పోటీల్లో గోల్డ్‌మెడల్‌ను బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి ఎంఈఓ వై.వెంకట్రావు మాట్లాడుతూ స్కూల్‌కు మంచి పేరు తెచ్చిన విద్యార్థులను అభినందించారు.

తొమ్మిదో తరగతి చదువుతున్న కె.రవి, రాజ్‌కుమార్‌లకు గోల్డ్‌మెడల్, 8వ తరగతి చదువున్న దుర్గప్రసాద్‌కు సిల్వర్ మెడల్, 8వ తరగతి చదువుతున్న కె.గోవర్ధన్‌కు బోనాంజ్ మెడల్ సాధించారు. ఈ మెడల్‌ను చెన్నైలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ కలియామని చేతులు మీదగా అందుకున్నట్లు తెలిపారు. కోచ్‌గా వల్లబుని వెంకటేశ్వర్లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం బి.నాగభూషణం, ఎంపీటీసీ సభ్యులు నాటారు తిరుపతిరెడ్డి, పులి ఆదిలక్ష్మి, స్కూల్ చైర్మన్ రామలింగం సురేష్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.


గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?

ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

జనరల్ స్టడీస్
జీకే & కరెంట్ అఫైర్స్
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్



16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము–కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తొక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేద్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం

The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.



BANK
POs, Clerks
Special
English Language

1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman Rushdie's maintained that his writing has all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly reduce the risk of rickets and also aid for sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim to save nothing less than the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents lies the clauses that make a fool out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that to do it endangers the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful


34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిరగిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా



ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి



ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.


root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.



అంకెలు కలపండి.. రంగులు వేయండి



నిర్లక్ష్యం విడనాడండి

ఈఎస్ఐ అధికారుల తీరుపై సబ్‌స్క్రైబర్ల ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న ఈఎస్ఐ సబ్‌స్క్రైబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

ఒంగోలు టౌన్ : ఈఎస్ఐ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ఈఎస్ఐ సబ్‌స్క్రైబర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుదే నాగరాజు, ఉపాధ్యక్షుడు దూళ్ల నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈఎస్ఐ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒంగోలు నగరంలోని కార్మికులు ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. ఒంగోలు నగరంలో దాదాపు ఏడు వేల మంది కార్మికులు ఉన్నారని, వారి కోసం ఒంగోలులో ఏర్పాటు చేసిన శాంతి పిల్లల రిఫరల్ హాస్పిటల్ తమను చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు పద్నాలుగేళ్ల నుంచి ఈఎస్ఐ రిఫరల్ హాస్పిటల్‌గా ఉన్నప్పటికీ కార్మికులకు తగిన విధంగా వైద్య సేవలు అందించడం లేదని విమర్శించారు. కొన్ని సందర్భాల్లో కార్మికుల నుంచి డబ్బు డిమాండ్ చేస్తున్నారన్నారు. కార్మికులు వెళ్తే అక్కడి వైద్యుడు పురుగును చూసినట్లు చూస్తున్నాడని వాపోయారు. కొన్ని కేసులకు సంబంధించి పేషంట్‌ను రిఫర్ చేయమంటే చేయకుండా వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. నగరంలోని రిఫరల్ హాస్పిటల్ గురించి ఈఎస్ఐ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, డైరెక్టరేట్ నుంచి వచ్చినవారు మొక్కుబడిగా విచారించి వెళ్లారని తెలిపారు. ఇప్పటికైనా ఈఎస్ఐ అధికారులు స్పందించి ఈఎస్ఐ రిఫరల్ హాస్పిటల్‌గా శాంతి పిల్లల హాస్పిటల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీని ఏర్పాటు చేయాలన్నారు. ధర్నాలో అసోసియేషన్ నాయకులు బొమ్మల శ్రీనివాసరావు, రమేష్, మల్లికార్జున, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 8.6 మిల్లీమీటర్ల సగటు వర్షం

ఒంగోలు టౌన్ : జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం సగటు వర్షపాతం 8.6 మిల్లీమీటర్లుగా నమోదైంది. ప్రాంతాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అద్దంకి 30.2 మిల్లీమీటర్లు, కొరిశపాడు 17.2, ఒంగోలు 5.6, టంగుటూరు 26, కొత్తపట్నం 12, నాగులుప్పలపాడు 5.8, చీమకుర్తి 3.6, మద్దిపాడు 1.4, సంతనూతలపాడు 4.6, జే పంగులూరు 10.8, సంతమాగులూరు 2.8, యద్దనపూడి 15, చీరాల 9.6, వేటపాలెం 21.4, చినగంజాం 1.4, పర్చూరు 5.6, ఇంకొల్లు 1.6, కారంచేడు 11.4, కందుకూరు 5.2, గుడ్లూరు 11.2, వలేటివారిపాలెం 1, పొన్నలూరు 2.2, జరుగుమల్లి 2.4, సింగరాయకొండ 4.2, ఉలవపాడు 1.8, లింగసముద్రం 1.6, కనిగిరి 2.2, హనుమంతునిపాడు 5.2, పామూరు 29.6, వెలిగండ్ల 2.4, సీఎస్ పురం 4.2, పీసీ పల్లి 2, పొదిలి 9.8, కొనకనమిట్ల 28.6, మర్రిపూడి 9, దర్శి 37.8, తాళ్లూరు 4.6, దొనకొండ 36.2, కురిచేడు 9.4, తర్లుపాడు 12.4, మార్కాపురం 15.2, దోర్నాల 6.4, పెద్దారవీడు 12.2, యర్రగొండపాలెం 5.2, త్రిపురాంతకం 4.4, గిద్దలూరు 14, రాచర్ల 1.4, కొమరోలు 4.4, బేస్తవారపేట 2.8, కంభం 2.2, అర్ధవీడులో 4.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఆగస్టులో 107 మిల్లీమీటర్ల సగటు వర్షానికిగానూ ఇప్పటి వరకు 98.8 మిల్లీమీటర్లు నమోదైంది.

'రాళ్లపాడు' నీరు తరలిస్తే ఊరుకోం

- జీవో నంబర్ 40ని వెంటనే రద్దు చేయాలి
- సోమశిల ఉత్తర కాలువ పనులు పూర్తి చేయాలి
- కందుకూరు ఆర్డీఓ కార్యాలయం ఎదుట రాళ్లపాడు ప్రాజెక్టు ఆయకట్టు రైతుల రిలే దీక్షలు



ఆర్డీఓ కార్యాలయం ఎదుట రిలే దీక్షల్లో పాల్గొన్న రైతులు



దీక్షలను ప్రారంభిస్తున్న రైతు సంఘ నాయకులు వీరారెడ్డి, గోపీనాథ్

కందుకూరు : రాళ్లపాడు ప్రాజెక్టు నుంచి కామధేనువు పశుక్షేత్రానికి నీరు తరలిస్తే ఊరుకోమని ఆయకట్టు రైతులు హెచ్చరించారు. నీటి తరలింపునకు చెందిన జీఓ నంబర్ 40ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాళ్లపాడు పరిరక్షణ సమితి, రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన రైతు సంఘ రాష్ట్ర సమితి సభ్యుడు కె.వీరారెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల క్రితం రాళ్లపాడుకు కేటాయించిన 1.5 టీఎంసీల సోమశిల నీటిని నేటికీ తెచ్చుకోలేని దుస్థితి ఉందన్నారు. సోమశిల ఉత్తర కాలువ పనులు 80 శాతం పూర్తయినా పెండింగ్ పనుల కారణంగా నీరు తెచ్చుకోలేకపోతున్నామన్నారు. దీని కారణంగా రాళ్లపాడు ప్రాజెక్టు కింద కరువు దాపురించడంతో వేల మంది రైతులు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 133 గ్రామాలకు చెందిన తాగునీటి పథకాలు రాళ్లపాడు ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఇవన్నీ పట్టించుకోకుండా జీవో నంబర్ 40 విడుదల చేసి ఎత్తిపోతల ద్వారా నీరు తరలించడం దారుణమైన చర్యని పేర్కొన్నారు. వలసలు నివారించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రితో చర్చలు జరిపామని స్థానిక ప్రజాప్రతినిధులు చెబుతున్నా.. అసలు అక్కడ ఏం జరిగిందో కూడా బయటపెట్టడం లేదని విమర్శించారు. మంత్రి వద్ద ఏం చర్చలు జరిపారో రైతులకు చెప్పాలన్నారు. మరోవైపు నీటి తరలింపు పనులకు భూమిపూజ చేసి రేపోమాపో పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కదిలి రాళ్లపాడు రైతులకు అండగా నిలబడాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. రాళ్లపాడు పరిరక్షణ సమితి అధ్యక్షుడు కాకుమాని మాధవ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకుడు వలేటి రాఘవులు, సీపీఎం నాయకుడు మాదాల రమణయ్య, ఏఐటీయూ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు, డీఎస్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.రత్నం, ఏఎంసీ మాజీ చైర్మన్ ఘట్టమనేని చెంచురామయ్య, పోకూరు సర్పంచ్ ఘట్టమనేని వెంకటేశ్వర్లు, సామాజికవేత్త పాలేటి కోటేశ్వరరావు, బీసీ సంఘ నాయకుడు సంగా రమణయ్య తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు.

పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది :

జిల్లా పట్ల పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గినేని గోపీనాథ్ విమర్శించారు. ఎన్నెస్పీ కెనాల్ కింద జిల్లాలో 2 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే.. కేవలం లక్షా, లక్షన్నర ఎకరాలు మాత్రమే పండించుకోగలుతున్నామన్నారు. కాలువపై ఉన్న షట్టర్లు పగులగొట్టి గుంటూరు జిల్లా రైతులు నీటిని తరలించుకుపోతున్నా ఏమీ చేయలేని దుస్థితి మన జిల్లాలో నెలకొందన్నారు. అలాగే వెలిగొండ, గుండ్లకమ్మ, సంగమేశ్వరం, సోమశిల కాలువ, కొరిశపాడు ఎత్తిపోతల పథకం వంటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి పూర్తికావడం లేదన్నారు. కానీ, కాంట్రాక్టర్లకు మాత్రం వేల కోట్లు దోచిపెడుతున్నారని ఆరోపించారు. రాళ్లపాడు రిజర్వాయర్ కెపాసిటీ తగ్గి వర్షాలు లేక నీరు రావడమే గగనంగా ఉంటే.. జీవో నంబర్ 40 ద్వారా నీటిని ఎలా తీసుకెళ్తారని ప్రశ్నించారు. జీవోలో రోజుకు కేవలం 5 లక్షల లీటర్ల నీరే అని పేర్కొన్నా, ఎంత వ్యాసార్థం ఉన్న పైపులు వేస్తారు, రోజుకు ఎన్ని గంటలు తీసుకెళ్తారు..? అనే నిబంధనలు ఏమీ లేవన్నారు. దీని వల్ల రాళ్లపాడు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఆయకట్టు ఎడారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో 90 రోజులు మాత్రమే నీరు అందుబాటులో ఉంటే.. 365 రోజులు నీళ్లు ఎక్కడి నుంచి తీసుకెళ్తారన్నారు. జీవో నంబర్ 40లో ఏ దురుద్దేశం లేకపోతే కనీసం ఇక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులకు తెలియకుండా దొంగచాటుగా భూమిపూజ ఎందుకు చేశారని ప్రశ్నించారు. దీనిపై రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు.

దుగ్గినేని గోపీనాథ్
రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి

మూడో విడత రుణమాఫీ ఎక్కడ..?

- రూ.3,600 కోట్లు కేటాయించామంటున్నారు
- నాలుగు నెలలైనా ఒక్క రూపాయి విడుదల కాలేదు
- రాష్ట్ర ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తోంది
- రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ధ్వజం



కలెక్టరేట్ వద్ద ధర్నా చేసేందుకు ప్రదర్శనగా వస్తున్న రైతు సంఘ నాయకులు

ఒంగోలు టౌన్ : 'గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పాదయాత్ర చేపట్టిన చంద్రబాబు.. తాను రైతు పక్షాన ఆలోచిస్తున్నానని, తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ అమలు చేస్తానని ప్రకటించారు. అప్పటివరకు రైతులు బకాయిలు చెల్లించవద్దంటూ చెప్పారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు విడతల్లో 11 వేల కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేశారు. మూడో విడతకు సంబంధించి బడ్జెట్‌లో రూ.3,600 కోట్లు కేటాయించినట్లు ప్రకటించారు. కేటాయించి నాలుగు నెలలైనా ఇంతవరకు ఒక్క రూపాయి విడుదల చేయలేదు' అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ ధ్వజమెత్తారు. రైతులకు మూడో విడత రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరుతూ రైతు సంఘ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ 2019లో జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2018 నాటికే సమాయత్తం కావడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ఐదేళ్ల కాలపరిమితిలో ఐదు దఫాలుగా రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని చంద్రబాబు ప్రకటించి తీవ్రంగా వంచిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన రెండు విడతల రుణమాఫీలో ఇంకా అనేకమంది రైతులకు మాఫీ కాని విషయాన్ని గుర్తుచేశారు. ఇదిలా ఉంటే కేంద్ర ఆర్థికశాఖ పర్యవేక్షకుడు సుబ్రహ్మణ్యం రైతాంగానికి రుణమాఫీ చేయడం వల్ల కేంద్రంపై ఏటా రెండు నుంచి మూడు కోట్ల రూపాయల భారం పడుతోందని, రుణమాఫీని బ్యాంకులు మోయలేక చివరకు దివాళా తీస్తాయంటూ చెప్పడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. ప్రతి ఏటా కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులకు రూ.5.50 లక్షల కోట్ల నుంచి రూ.6.50 లక్షల కోట్ల వరకు బ్యాంకులు రుణాలిస్తున్నాయని, వాటిని సకాలంలో చెల్లించకపోతే కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలు 28 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకులకు బకాయిలు పడితే వాటి మాఫీకి కేంద్రం సిద్ధపడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలో 46 శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతే, రాష్ట్రంలో 93 శాతం రైతులు పీకల్లోతు అప్పుల్లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని సకాలంలో ఆదుకోకపోవడంతో వారు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి దేశవ్యాప్తంగా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగైదు విడతల రుణమాఫీని పక్కనపెట్టి ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. లేకుంటే పెద్దఎత్తున రైతులను సమీకరించి ఉద్యమిస్తామని కేవీవీ ప్రసాద్ హెచ్చరించారు. ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు డీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో జిల్లా కార్యదర్శి వీ హనుమారెడ్డి, నాయకులు వై.సింగయ్య, గొల్లపూడి వెంకటేశ్వర్లు, కొల్లూరి వెంకట్రావు, సాహెబ్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీఆర్ చౌదరి, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. తొలుత స్థానిక మల్లయ్య లింగం భవన్ నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వచ్చారు.

బాదుడే బాధ్యత!

ఒంగోలుకు చెందిన హరి అనే వ్యక్తికి అత్యవసరంగా డబ్బు కావాల్సి వచ్చింది. అకౌంట్‌లో నగదు సరిపడినంత ఉంది కానీ చేతిలో మాత్రం చిల్లిగవ్వ లేదు. ఏటీఎంలో డబ్బు విత్‌డ్రా చేసేందుకు ఒంగోలు నగరంలోని వీఐపీ రోడ్డులో ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వెళ్లగా మూతపడి ఉంది. సరే అని చెప్పి రాజాపానగల్ రోడ్డు, కోర్టుసెంటర్, గాంధీ రోడ్డులోని పలు ఏటీఎం సెంటర్లకు వెళ్లాడు. నో క్యాష్, ఔట్ ఆఫ్ ఆర్డర్, సిగ్నల్ ప్రాబ్లమ్ అనే సమాధానాలు వచ్చాయి. చాలా సేపటి తర్వాత భాగ్యనగర్‌లోని ఓ ప్రైవేట్ బ్యాంక్ ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేసుకున్నాడు. ఒంగోలు నగరంలోని ఏటీఎం సెంటర్లలో సేవల తీరు ఇలా ఉంది. ఇది ఒక్క హరి సమస్యే కాదు.. ఒంగోలు నగర ప్రజలు, వీరితోపాటు నిత్యం ఒంగోలు వస్తున్న వేలాది మంది జనానిది. - ఒంగోలు


వీఐపీ రోడ్డులో రోజులతరబడి మూతపడి ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం


ఘోషా హాస్పిటల్ సమీపంలో కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎంలో పేరుకుపోయిన చెత్త, పనిచేయని ఏటీఎం

- ఖాతాదారుల ముక్కుపిండి సర్వీస్ ట్యాక్స్ వసూలు చేస్తున్న బ్యాంకర్లు
- సక్రమంగా సేవలందించని ఏటీఎంలు
- నిత్యం మొరాయిస్తూ, మూతపడి ఉంటున్న పలు ఏటీఎంలు
- కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న అపరిశుభ్రత


గాంధీ రోడ్డులో పనిచేయని కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం

సేవలపై శ్రద్ధ ఏదీ?

ఖాతాదారుల ముక్కుపిండి మరీ సేవా రుసుం వసూలు చేస్తున్న బ్యాంకర్లు.. అదే ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో మాత్రం శ్రద్ధ చూపడం లేదు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో పలు బ్యాంకుల ఏటీఎంలు రోజుల తరబడి మొరాయిస్తున్నా సదరు బ్యాంకు సిబ్బంది కనీసం పట్టించుకోవడం లేదు. ఏటీఎంలలో నగదు అయిపోయి రోజులు గడుస్తున్నా అందులో మళ్లీ నగదు పెట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. నగదు కోసం ఏటీఎంల చుట్టూ చక్కర్లు కొడుతున్న ఖాతాదారులు.. ఏటీఎంల పనితీరు చూసి అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటీఎం వద్ద ఔటాఫ్ ఆర్డర్ బోర్డు


కోర్టు ఎదురుగా ఎస్‌బీఐ ఏటీఎం తీరు ఇదీ..


మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంకు నో వర్కింగ్ బోర్డు


కోర్టు ఎదురుగా పనిచేయని ఆంధ్రా బ్యాంకు ఏటీఎం


మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంలో పేరుకుపోయిన చెత్త

ఏటీఎంలో కార్డు పెడితే వాతే..

సేవింగ్స్ ఖాతాదారుల నుంచి పలు రకాల సేవల పేరుతో బ్యాంకర్లు నగదు వసూలు చేస్తున్నారు. మూడుసార్ల కంటే ఎక్కువగా ఏటీఎం కార్డు వినియోగిస్తే సర్వీసు చార్జీ అదనంగా చెల్లించాల్సి ఉంటుందంటూ బ్యాంకర్లు పేర్కొంటున్నారు. అయితే సక్రమంగా సేవలు అందించకుండానే.. సేవలు వినియోగించుకుంటున్నట్లు కౌంట్ అవుతుండటంతో ఖాతాదారులు అదనపు భారాన్ని భరించాల్సి వస్తోంది. చివరకు క్యాష్ డిపాజిట్ మెషిన్లలో నగదు డిపాజిట్ చేసినా కూడా ఖాతాల నుంచి నగదు కట్ అవుతుండటం గమనార్హం. ఏటీఎంలు పనిచేయడం లేదని బ్యాంకులకు వెళ్తే.. సాంకేతికతను వినియోగించుకోండి అంటూ మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ గురించి వివరించడంపై విమర్శలొస్తున్నాయి.

ఒంగోలు నగరంలో ఏటీఎంల తీరు ఇదీ..

- వీఐపీ రోడ్డులోని సాయి రెసిడెన్సీ ఆవరణలో ఉన్న ఏటీఎం గత కొద్దిరోజులుగా మూతపడి ఉంది. ఈ ఏటీఎం నెలలో పట్టుమని పదిరోజులు కూడా సేవలందించడం లేదు.
- స్థానిక ఘోషా హాస్పిటల్ పక్కన ఉన్న కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం స్క్రీన్ దుమ్ముపట్టి అపరిశుభ్రంగా ఉంది. ఏటీఎం లోపల చెత్తాచెదారం భారీగా పేరుకుపోయి ఉంది.
- మంగమూరు రోడ్డులోని ఎస్‌బీఐ ఏటీఎంలో ఒక మెషీన్ పనిచేయడం లేదంటూ గత కొద్దిరోజులుగా బోర్డు అతికించి ఉంచారు.
- జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంలో రెండు మెషిన్లు పని చేయడం మానేశాయి. ఒకటి సిగ్నల్ ప్రాబ్లం అని సూచిస్తుండగా, మరొక ఏటీఎం పూర్తిగా పనిచేయడం లేదు. దీనికి సమీపంలో ఉన్న ఆంధ్రా బ్యాంకు ఏటీఎం కూడా కొద్దిరోజులుగా సేవలు అందించని పరిస్థితి.
- బ్యాంక్ ఆఫ్ బరోడా కార్యాలయం ఆవరణలోని ఏటీఎంకు ఔట్ ఆఫ్ ఆర్డర్ బోర్డు తగిలించారు.
- గాంధీ రోడ్డులోని కార్పొరేషన్ బ్యాంకు ఆవరణలో ఏటీఎం కొద్ది రోజులుగా మొరాయిస్తోంది.


ఘోషా హాస్పిటల్ సమీపంలోని కార్పొరేషన్ బ్యాంకు ఏటీఎం స్క్రీన్ ఇలా..

కోటి భావాల ప్రతిబింబం ఛాయా చిత్రం. అందమైన దృశ్యాలతోపాటు సందర్భోచితంగా తీసిన ఫొటోలు అందరినీ ఇట్టే ఆకట్టుకుంటాయి. బ్లాక్ అండ్ వైట్ రోజుల నుంచి ఆధునిక డిజిటల్ యుగం వరకు ఫొటోగ్రఫీ రంగం ఎంతగానో పురోగమించింది. నేడు సెల్‌ఫోన్లే కెమెరాలుగా ఉపయోగపడుతున్నాయి. అయినప్పటికీ ఫొటోగ్రఫీ ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదు. ఫొటోగ్రఫీనే వృత్తిగా స్వీకరించి తమదైన ప్రతిభ చాటుతున్న వారు ఎందరో ఉన్నారు. కనువిందు చేసే దృశ్యాలను కెమెరాలో బంధించి సమాజం దృష్టికి తీసుకురావడంలో నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరుకు చెందిన యుగంధర్‌ది అందెవేసిన చెయ్యి. నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే.. ఈ సందర్భంగా మూడున్నర దశాబ్దాలుగా ఫొటోగ్రాఫర్‌గా రాణిస్తున్న యుగంధర్‌పై 'సాక్షి' ప్రత్యేక కథనం..

– ఒంగోలు కల్చరల్


నేడు వరల్డ్ ఫొటోగ్రఫీ డే


అరవిరిసిన వల

నేనే యుగంధర్..

నేపథ్యం..

నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరుకు చెందిన కె.యుగంధర్ తన తండ్రి కేవీ రామిరెడ్డి నుంచి ఫొటోగ్రఫీలో మెళకువలు గ్రహించడంతోపాటు స్టార్ స్టూడియో ద్వారా ఎంతోమందిని ఫొటోగ్రాఫర్లుగా తీర్చిదిద్దారు. రూడ్‌సెట్ సంస్థ ద్వారా ఫొటోగ్రఫీలో తొలుత సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన యుగంధర్ అదే సంస్థకు ఫొటోగ్రఫీ ట్రైనర్‌గా సేవలందించడం విశేషం. హైదరాబాద్‌లోని వెంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీలో యుగంధర్ బీఎఫ్‌ఏ కోర్సు చేశారు.


తేయాకు తోటల అందాలు

వరించిన పురస్కారాలు

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఛాయాచిత్ర పోటీల్లో 2001 నుంచి ఇప్పటి వరకు యుగంధర్ 9 పురస్కారాలు అందుకున్నారు. జీవ వైవిధ్యం అంశంపై నిర్వహించిన పోటీలో బహుమతి సాధించారు. చీరాల, కనిగిరి కెమెరా క్లబ్‌లు నిర్వహించిన పోటీలో బహుమతులు సొంతం చేసుకున్నారు. 2014లో కోల్‌కతా ఈపీఎంఏ సంస్థ నిర్వహించిన పోటీతోపాటు ఖమ్మంలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో యుగంధర్ బహుమతులు గెలుపొంది తన ప్రతిభను చాటి చెప్పారు. ప్రస్తుతం ఎంఎఫ్‌ఏ కోర్సు అభ్యసిస్తున్న యుగంధర్ ఫొటోగ్రాఫర్‌గా, శిక్షకునిగా సేవలందించడంతోపాటు ఆచార్యునిగా తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునేందుకు కృషి చేస్తున్నారు. తను జన్మించిన జిల్లా ఖ్యాతిని ఫొటోగ్రఫీ రంగంలో మరింత ఇనుమడింపచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

అరుదైన గౌరవం

పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు యుగంధర్‌ను వరించాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ఫొటోగ్రాఫర్‌గా తొమ్మిదిసార్లు పురస్కారాలు అందుకోవడం యుగంధర్ ప్రతిభకు నిదర్శనం. గిరిజనుల జీవన శైలిని ప్రతిబింబించేలా యుగంధర్ 12 ఛాయా చిత్రాలను అమెరికాకు చెందిన అసోసియేట్ ఆఫ్ ఇమేజ్ కొలీగ్ సొసైటీకి పంపారు. ఆ చిత్రాలను మెచ్చిన సొసైటీ నిర్వాహకులు యుగంధర్‌కు అవార్డు ప్రకటించి తమ సంస్థలో జీవిత కాలపు సభ్యత్వంతో సత్కరించారు. అమెరికాకు చెందిన అసోసియేట్ ఆఫ్ ఇమేజ్ కొలీగ్ సొసైటీ(ఏఐసీఎస్, ఆర్టిస్ట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఫొటోగ్రఫిక్ సొసైటీ(ఏయూఎస్‌పీఏ) పురస్కారాలు కైవసం చేసుకున్నారు.

అలల హోరు.. బతుకు పోరు



వర్క్‌షాపుల్లో సత్తా

దేశంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వర్క్‌షాపుల్లో యుగంధర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఒడిశా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వర్క్‌షాపుల్లో యుగంధర్ తన చిత్రాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.



ప్రతిభకు ప్రోత్సాహం

ప్రముఖ చిత్రకారులు బండి రాజన్‌బాబు శిష్యరికంలో యుగంధర్ మరింతగా పరిణతి సాధించారు. చీరాల కెమెరా క్లబ్ కార్యదర్శి శంఖం సురేష్ ప్రోత్సాహంతో ఫొటోగ్రఫీ వర్క్‌షాపుల్లో పాల్గొన్నారు. జిల్లా ఫైన్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ సొసైటీ కార్యదర్శిగా యుగంధర్ వ్యవహరిస్తున్నారు. ఒంగోలులోని రూడ్‌సెట్ సంస్థ నిర్వహించే ఫొటోగ్రఫీ కోర్సుకు 2008 నుంచి 2013 వరకు శిక్షకునిగా వ్యవహరించారు. 2014 నుంచి రాజాం రూడ్‌సెట్ సంస్థకు తన సేవలందిస్తున్నారు. పలు పత్రికలకు ఫొటో జర్నలిస్ట్‌గా యుగంధర్ సేవలందించారు.



శ్రమ జీవన ప్రతిబింబం

లెన్స్.. సెన్స్




ఒళ్లంత.. తుళ్లింత..


రావి సీతారామయ్య


ఝుమ్మని తుమ్మెద

గ్రామాల్లో సామాజిక అంశాలను స్పృశిస్తూ ఫొటోలు తీయడంలో పేరు పొందారు ఫొటోగ్రాఫర్ రావి సీతారామయ్య. చినగంజాం మండలం కడవకుదురు గ్రామానికి చెందిన సీతారామయ్య ఫొటోగ్రఫీలో జాతీయ స్థాయిలో అవార్డులు, ప్రసంసా పత్రాలు సాధించారు. ఇటీవల అంతర్జాతీయ ఫొటోగ్రఫీ సంఘంలో సభ్యునిగా ఎంపికై ప్రతిభ చాటారు. - చినగంజాం




వల నిండాలి.. పూట గడవాలి..